
కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
మంగళవారం 7 అక్టోబర్ 2025 16 పేజీలు


# రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి : కలెక్టర్ హరిత



2లో




# నిండా ముంచేసింది

2లో

చిత్తు చేసిన పత్తి

- దిగుబడిపై పత్తి రైతుల ఆందోళన
- ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు
- సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లులు
- పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేదంటున్న రైతులు

ఆరుగాలం కష్టించి పత్తి సాగు చేయగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. తీవ్ర వర్షాలు, వాతావరణంలో మార్పు, పత్తికి తెగుళ్ల సోకటం తదితర కారణాలు ప్రతి సంవత్సరం రైతులను వెంటాడుతు న్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఆశించిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్లో సకాలంలో వర్షాలు కురవక ఆలస్యంగా విత్తనాలు నాటారు. ఆ తర్వాత అధిక వర్షాలు కురవడంతో నేలలోని అధిక తేమకు ఎర్రబారి పూత, కాంతి నేలరాలింది. పత్తి కాయలు నలుపు రంగులోకి మారుతుండడంతో పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

మహిళల ఆర్థిక ఎదుగుదల

# ప్రభుత్వం లక్ష్యం

2లో

- నేత కార్మికులకు పని కల్పించే విధంగా ప్రభుత్వ కృషి
- త్వరలోనే ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ
- మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఉపాధి

తెలంగాణ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ మహిళలు ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా నేత కార్మికుల నేసిన చీరలను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కేకే మహేందర్ రెడ్డి తో కలసి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పరిశీలించారు.

# ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

కలెక్టర్ పమేలా సత్పతి



16లో

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.

# నిండా ముంచేసింది...

పంట దిగుబడిపై దిగాలు

దిగుబడిపై పత్తి రైతుల ఆందోళన

ప్రారంభం కాని పత్తి కొనుగోళ్లు

సీసీఐ నిబంధనలను వ్యతిరేకిస్తున్న జిన్నింగ్ మిల్లులు

పెట్టిన పెట్టుబడి పూడే పరిస్థితి లేదంటున్న రైతులు

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త :** ఆరుగాలం కష్టించి పత్తి సాగు చేయగా ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రతిభందకంతో పత్తి రైతులు నష్టపోతున్నారు. తీవ్ర వర్షాలు, వాతావరణంలో మార్పు, పత్తికి తెగుళ్ల సోకటం తదితర కారణాలు ప్రతి సంవత్సరం రైతులను వెంటాడుతున్నాయి. దీంతో వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పత్తి సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతుంది. ఆశించిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి పూడక అప్పుల పాలవుతామని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలం సీజన్లో సకాలంలో వర్షాలు కురవక ఆలస్యంగా విత్తనాలు నాటారు. ఆ తర్వాత అధిక వర్షాలు కురవడంతో నేలలోని అధిక తేమకు ఎర్రబారి పూత, కాంతి నేలరాలింది. పత్తి కాయలు నలుపు రంగులోకి మారుతుండడంతో పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెగుళ్ల కూడా పత్తి రైతులను ఇబ్బందులకు గురిచేశాయి. తెగుళ్ల నివారణకు వివిధ రకాల మందులను పిచికారి చేయటంతో పెట్టుబడి కూడా పెరిగింది. ఎకరానికి 35వేల రూపాయల నుంచి 40 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆశించిన దిగుబడి వచ్చే పరిస్థితి లేదని రైతులు వాపోతున్నారు. ఎకరానికి ఏడు నుంచి 10 క్వింటాళ్లు పత్తి దిగుబడి వస్తుందని భావించారు. కానీ పరిస్థితుల నేపథ్యంలో మూడు నుంచి ఐదు క్వింటాళ్లు మాత్రమే పత్తి వచ్చేలా ఉందని ఆందోళన చెందుతున్నారు. మద్దతు ధర పత్తి క్వింటాకు రూ.8,110 ఉన్నప్పటికీ మిగలడం కష్టమేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దిగుబడి తగ్గటమే కారణం అంటున్నారు. పత్తి పంట సాగుకు పెట్టుబడి ఎక్కువగా ఉంటుంది. పరిస్థితులన్నీ అనుకూలిస్తే ఆశించిన దిగుబడి వస్తే రైతులు లాభపడతారు. కానీ ప్రతి ఏటా ఏదో ఒక సమస్యతో దిగుబడి తగ్గి నష్టపోతూ వస్తున్నారు. ఈనెల ఒకటి నుంచి పత్తి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పటికీ పత్తి కొనుగోళ్లపై ప్రతిష్టంబన కొనసాగుతుంది. పత్తి కొనుగోళ్ల విషయంలో ఈ సంవత్సరము కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను ప్రవేశపెట్టింది. రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకుని పత్తిని విక్రయించాలని సిసిఐ నిబంధనలు విధించింది. ఈ నిబంధనలను జన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తున్నాయి. పత్తి కొనుగోలు చేసేందుకు గాను టెండర్లలో పాల్గొనడం లేదు. దీంతో ప్రతిష్టంబన నెలకొంది. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను నేటి వరకు ప్రారంభించలేదు. ఈ క్రమంలో పత్తి రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ప్రభుత్వము పత్తి మద్దతు ధర రూ.8,110 ప్రకటించగా మధ్య దళారీలు 6 నుంచి 7000 వరకు కొనుగోలు చేసుకుంటున్నారు. దీం తో పత్తి రైతులు నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. పత్తిని సిసిఐ కొనుగోలు చేయాలంటే జిన్నింగ్ చేసేందుకు బిల్లులు ముందుకు రావాలి. ఇప్పటికీ రెండు సార్లు టెండర్లు పిలిచినా మిల్లర్లు



టెండర్లలో పాల్గొనలేదు. రాష్ట్రంలో 354 జెన్నింగ్ మిల్లులు ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. కానీ సీసీఐ నిబంధనలను జిన్నింగు మిల్లులు పాటించడం లేదని తెలుస్తుంది. రాష్ట్రంలో ఇప్పటివరకు పత్తి కొనుగోళ్ల మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేవారు. ఈసారి మాత్రం కొనుగోలు రైతులకే వదిలేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన యాప్ ద్వారా మాత్రమే పత్తి అమ్ముకునేందుకు రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు రైతులకు కల్పించారు. పత్తి రైతులు తమ సొంత జిల్లాలతో పాటు పక్క జిల్లాలలో కూడా పత్తి అమ్మవచ్చు. యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పుడే ఏ మిల్లులో విక్రయించాలో ముందుగానే నిర్ణయిస్తారు. నూతన ప్రక్రియను మిల్లులు వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. పత్తి జిన్నింగ్ చేసే మిల్లులను నాణ్యతను బట్టి ఎల్ 1, ఎల్2 గా సిసిఐ విభజించింది. ముందుగా ఎల్ 1 మిల్లులకు పత్తిని పంపుతారు. కోటా పూర్తి అయిన తర్వాత ఎల్ 2 మిల్లులకు పంపుతారు. ఈ విధానాన్ని కూడా మిల్లులు వ్యతిరేకిస్తున్నాయి. జిన్నింగ్ మిల్లులు వ్యతిరేకిస్తుండడంతో యాజమాన్యంతో రాష్ట్ర ప్రభుత్వం చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టింది. చర్చలు సఫలం కాగానే ఈనెల రెండో వారం నుంచి పత్తి కొనుగోలు ప్రారంభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొనుగోలు ఆలస్యం చేస్తే రైతులు దళారీలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే పెట్టుబడి తగ్గుతుందని ఆందోళన చెందుతున్న రైతులు కొనుగోలు కేంద్రాలను సకాలంలో ప్రారంభించక పోతే మధ్య దళారీలను ఆశ్రయించి మరింత నష్టపోతారు. ఈ విషయంలో ప్రభుత్వం చొరవ చూపి పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

### వర్షం నష్టం ఎర్రగా మారిన తెల్ల బంగారంనేలమట్టమైన వరి

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఆదివారం కురిసిన వర్షానికి పత్తి వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి వర్షంతో పాటు గాలి ఎక్కువ రావడంతో పంటలు దెబ్బతిన్నాయి వరి పంట ప్రస్తుతం పాల దశలో ఉండడం వల్ల వరి ధాన్యం కనీసం పెట్టుబడి కూడా రాకుండా పోయిందని రైతులు ఆవేదన చేరుతున్నారు అలాగే తెల్ల బంగారం ప్రస్తుతం సేకరణకు సిద్ధంగా ఉన్నందున వర్షానికి తడిసి ముద్దయి రంగు మారిందని రైతులు ఆవేదన చెందుతున్నారు తడిసి ముద్దయిన తెల బంగారాన్ని మార్కెట్ యార్డుకు తీసుకుపోయిన దానికి ధర పలకదని ఆవేదన చెందుతున్నారు అధిక వర్షాల వలన చేతికందిన తెల్ల బంగారానికి రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా రాకుండా పోయిందని ఆవేదన చెందుతున్నారు ఇలాగే వర్షాలు కొనసాగితే ఏ పంట కూడా చేతికి రాదని రైతులు అనుకుంటున్నారు



### మహిళల ఆర్థిక ఎదుగుదల

# ప్రభుత్వం లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

మంత్రి సీతక్క మాట్లాడుతూ నేత కార్మికులు నిత్యం పని దినాలు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని తెలిపారు. నిరంతం ం పని కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సిరిసిల్ల నేత కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి సాను కూలంగా ఉన్నారని తెలిపారు. యారన్ డిపో ఏర్పాటు చేసి కార్మికులకు అందుబాట ులకు తీసుకురావడం జరిగిందన్నారు. స్వయంగా నేత కార్మికుల కష్టాలు సుఖాలను తెలుసుకోవడం కోసం సిరిసిల్లకు రావడం జరిగింది అన్నారు. మహిళా సంఘాలకు చీరలు అందజేసే విధంగా 64 లక్షల చీరలను ఆర్డర్ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళల సభ్యులకు ఒక యూనిఫామ్ ల ఇందిరా మహిళ శక్తి చీరలను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాల సభ్యులకు త్వరలోనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రానున్న రోజుల్లో నేతన్నలకు మరిన్ని ఆర్డర్లు అందించే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కోటి మంది మహిళను కోటీశ్వరులను చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పమన్నారు. మహిళా సంఘాల ద్వారా మహిళలకు పెట్రోల్ బంకులు,సోలార్ ప్లాంట్ ,ఆర్టీసీ బస్సులు,బస్సులో ఉచిత ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మహిళా సంఘాల ద్వారా బస్సు యజమానులుగా 150 మందిని చేయడం జరిగిందన్నారు. నెలకు 70,000 ఆదాయం సంఘానికి చేకూరుతుందన్నారు. మహిళా సంఘాల బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాల సభ్యులకు ఏకరూప దుస్తులను అందజేయడంతో పాటు ,నేత కార్మికులకు ఉపాధి కలగజేయడం జరుగుతుందన్నారు. నేతన్నల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు,ప్రమాద బీమా సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్స్టైల్ కమిషనర్ శైలజ రామయ్య, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నరసయ్య, సూర దేవరాజ్, వైద్య శివప్రసాద్, చందన, కాముని వనిత, నాయకులు పాల్గొన్నారు

### రైస్ మిల్లర్లు నిబంధనలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలి : జిల్లా కలెక్టర్ హరిత

**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రైస్ మిల్లర్లు ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ హరిత ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వరి ధాన్యం సేకరణ, బ్యాంక్ గ్యారెంటీ, సీఎంఆర్ సరఫరా తదితర అంశాలపై జిల్లాలోని రా, బాయిల్డ్ రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రైస్ మిల్లర్లు సీఎంఆర్ సరఫరా చేయాలని ఆదేశించారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2.15 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. ఈ నెల మూడో వారంలో జిల్లాలో వరి కోతలు మొదలు కానున్నాయని తెలిపారు. ఈ సీజన్లో జిల్లాలో దాదాపు 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి రానున్నదని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మిల్లులకు ధాన్యం కేటాయిస్తామని స్పష్టం చేశారు.పలువురు రైస్ మిల్లర్ల అసోసియేషన్ నుంచి సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఎఫ్సీఐకి బియ్యం ఇచ్చేందుకు బెడ్స్ ఇప్పించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు విన్నవించగా, ప్రభుత్వ నిబంధవల ప్రకారం మిల్లర్లకు సహకరిస్తామని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, డీఎం రజిత తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్న ప్రజలు

బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలి

కాంగ్రెస్ మోసాలను ఇంటింటికి వివరించాలి

రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

*గోదావరిఖని, ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా గులాబీ సైనికులు పని చేయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండంలోని ఎవి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ అంతర్గాం మండల ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రైతులను రాజుగా మార్చితే... కాంగ్రెస్ పాలనలో రైతులను రోడ్డు మీదికు తీసుకు వచ్చిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. కెసిఆర్



హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి జరిగిందని, ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్కే దక్కుతుందన్నారు. అంతర్గాంను మండలంగా, ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ కార్యాలయం భవనాల నిర్మాణం చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. పాలకుర్తి, అంతర్గాం మండలాల రైతులకు ప్రతి ఎకరాకు నీరు అందించేందుకు లక్ష్యంతో 60 కోట్లతో మూర్మూర్ వద్ద లిఫ్ట్ ఏర్పాటు చేసింది కెసిఆర్ అని గుర్తు చేశారు. లిస్టు ద్వారా 27 ఎల్, 17 ఎల్ ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించే ఆలోచన కెసిఆర్ హయాంలోనే జరిగిందన్నారు. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని, కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను గ్రామంలోని ప్రతి ఇంటికి బిఆర్ఎస్ కార్యకర్తలు అందించాలని సూచించారు. పార్టీకి కార్యకర్తలే బలమని, కార్యకర్తలు సైనికుల్లా పని చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలి అని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, గోపు అయులయ్య యాదవ్, మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, మాజీ కార్పొరేటర్ కౌశిక లత, కోల సంతోష్ గౌడ్, మట్ట లక్ష్మి, బండారి ప్రవీణ్, ధరణి రాజేష్, కొలిపాక మధుకర్ రెడ్డి, ధర్మాజీ కృష్ణ, సందెల మల్లయ్య, కొల్లూరి సతీష్, రాములు, రమణ రెడ్డి, జెవి.రాజు, పర్లపల్లి రవి, నిమ్మరాజుల రవి, తుంగపిండి సతీష్, ఎలుక కొంరయ్య, సరన్ కుమార్ తదితరులున్నారు.



# రైతుల పక్షాన ఉండేది ప్రజాప్రభుత్వం మాత్రమే..

## - మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులకు అందుబాటులో ఉండే విధంగా ఈ సీజన్లో ఐకెపి సెంటర్లు రెండు నిర్వహించాలని సోమవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషాను కోరినట్లు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ తెలిపారు.



ఈసందర్భంగా శివరాజ్‌యాదవ్ మాట్లాడుతూ జనగామలో రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతీ రైతుకు అండగా ఉంటున్నామన్నారు. కొన్ని సందర్భాల్లో ఇంటర్నేషనల్ ఎక్స్‌పోర్ట్ ధరలు తక్కువ ఉన్నందున ప్రైవేట్ వ్యాపారస్తులు రైతులకు తక్కువ ధరలో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దీనికి రైతులకు ఇబ్బందులు రాకుండా ప్రజాప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర పొందాలనే ఉద్దేశంతో త్వరలో రెండు ఐకేపీ సెంటర్లు నిర్వహించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. దీనికి గాను కలెక్టర్ స్పందించి మార్కెట్‌యార్డులో రెండుఐకేపీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు తెలియచేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీఆర్‌డీఓ పీడీ వసంత, ఏఎంసీ ప్రత్యేకశ్రేణి కార్యదర్శి జీవన్‌కుమార్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :

స్థానిక ఎన్నికలలో సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలకేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ అధ్యక్షతన స్థానిక ఎన్నికల గురించి మండలస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక ఎన్నికల్లో ప్రతీగ్రామంలో నుండి బిజెపి అభ్యర్థులు పోటీలో ఉంటున్నారని తెలిపారు. అలాగే స్థానిక ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశాడు. నరేంద్ర మోడీ తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రజలలో తీసుకెళ్లి విస్తృతం చేయాలని సూచించారు. నరేంద్రమోడీ పేద ప్రజలకోసం తీసుకువచ్చిన పథకాలే మా అభ్యర్థులను గెలిపిస్తాయన్నారు. అలాగే ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి పేర్లను నమోదు నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంనుండి బిజెపి అభ్యర్థులు తప్పకుండా పోటీలో ఉంటారని గెలిచి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, శశిధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకలఉమారాణి, జిల్లా నాయకులు బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి, జిల్లా కార్యదర్శి సంపత్, పిఏసిఎస్ఈ మాజీ వైస్ చైర్పర్సన్ సిద్దులు, మండల ప్రధాన కార్యదర్శులు గద్దరాజు, జలంధర్, ఉపాధ్యక్షులు చక్రపాణి, యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు చిమ్ముల నరేందర్‌రెడ్డి, నగేష్, పరంధాములు, సందీప్, సురేష్, రమేష్, రాజశేఖర్, గ్రామాల బూత్‌అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అభివృద్ధి పేరుతో కడియం మోసం..!

## - బినామీలు-అనుచరులకే కాంట్రాక్టు పనులు..!!

## - మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

రఘునాథపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త :

అభివృద్ధి కోసమే పార్టీ మారానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజలను మోసం చేస్తున్నారని స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ఆరోపించారు. సోమవారం రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఊరూరికి బీఆర్ఎస్ అభివృద్ధి, ఇంటింటికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు కార్యక్రమాన్ని చేపట్టారు. గబ్బేట గ్రామంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పైసాపెట్టి



ప్రాజెక్ట్ కట్టింది లేదు.. కానీ, అప్పులు మాత్రం భారీగా పెంచారన్నారు. అభివృద్ధికోసమే పార్టీ మారినట్లు గోబెల్స్ ప్రచారం చేసకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన అభివృద్ధి పనులేంటో చెప్పాలని డిమాండ్ చేశారు. టాల్‌లీడర్ అని చెప్పుకునే కడియం ఏపార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దయనీయస్థితిలో ఉన్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల శ్రమపై గెలిచిన కడియంశ్రీహరి తన బిడ్డ టికెట్, రాజకీయ భవిష్యత్ కోసమే పార్టీ మారాడని విమర్శించారు. స్టేషన్‌ఘనపూర్ కొంతమంది అనుచరులు, తన



బినామీలకు మాత్రమే కాంట్రాక్ట్ పనులు అప్పగిస్తున్నాడన్నారు. తన కాంట్రాక్టర్ల కోసమే ఏమ్మెల్యే కడియం పని చేస్తున్నాడని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, వాటిని అమలు చేశాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. కడియంకు సిగ్గు.. శరం ఉంటే తనఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల్లోకి రావాలని సవాల్ విసిరారు. మండలంలోని శివాజీనగర్ గ్రామ మాజీ సర్పంచ్ శివరాత్రి కొమురయ్య తిరిగి గులాబీ గూటికి చేరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ వై.కుమార్‌గౌడ్, మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, గూడ కిరణ్, రంజాన్, రాజయ్య, కొర్ర రాజేందర్ నాయక్, కుర్ర కమలాకర్, ఎడ్ల బాలరాజు, దుబ్బాక హరీష్‌గౌడ్, బాల్నే పరశురాములు, కేతావత్ సంతోష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

- బీఆర్ఎస్ తీర్థం పుచుకున్న మాజీసర్పంచ్..:

రఘునాథపల్లి మండలంలోని శివాజీనగర్ మాజీ సర్పంచ్ శివరాత్రి కొమురయ్య తిరిగి బీఆర్ఎస్‌పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య సమక్షంలో ఆయన పార్టీలో చేరారు.

# బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలి

బచ్చన్నపేట, అక్టోబరు 6 ప్రభాతవార్త :

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలుపించుకోవాలని బచ్చన్నపేట మండలం ఇన్‌చార్జిలు పెద్దిరాజిరెడ్డి, గద్దల నర్సింగరావు, రాజు పిలుపునిచ్చారు. సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల ఇన్‌చార్జిలతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి అధ్యక్షతన జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచుల దరఖాస్తుకోసం ఆశావాహులు అందరితో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పార్టీ గెలుపుపట్ల తీసుకోవాల్సిన అంశాలపట్ల అందరు కలిసి చర్చించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామశాఖ అధ్యక్షులు, యూత్ నాయకులు, సోషల్ మీడియా నాయకులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.







# రూ.24.44లక్షల పొగాకు ఉత్పత్తులు స్వాధీనం

రఘునాథపల్లి, అక్టోబరు 6 ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ. 24.44లక్షల విలువగల పొగాకు ఉత్పత్తులను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం వరంగల్లు బట్టల బజారుకు చెందిన జూలం సింగ్జ, పురోహిత్ జబ్బర్సింగ్ బోలేరో వాహనంలో తరలిస్తుండగా మండలంలోని టోల్ గేట్ వద్ద వరంగల్ టాస్క్‌ఫోర్స్ స్థానిక పోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో గుర్తించిన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కేసముద్రం,అక్టోబర్ 6, ప్రభాతవార్త.....

కుటుంబ ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పిక్లా తాండాలో చోటుచేసుకుంది. ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కేసముద్రం మండలం పీక్ల తండా కు చెందిన గూగులోత్ భాస్కర్( 40) కు ఇద్దరు కుమారులు అందులో ఒకరు ఎన్ఐటి లో బీటెక్ చదువుతున్నాడు, ఒకరు ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు. అతనికి పీక్ల తండ శివారులో 3 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది.గత కొన్ని రోజులుగా కుటుంబ అవసరాలకు,పిల్లల చదువులకు డబ్బులు సరిపోక గత కొన్ని రోజులుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ,అక్టోబర్ 5,.2025 రాత్రి 09.30 గంటలకు అందరూ భోజనం చేసి పడుకొనగా తెల్లవారి జామున 05.00 గంటలకు భాస్కర్ భార్య లేచి చూడగా వాళ్ళ ఇంటి ముందు ఉన్న కొట్టం లో ఆమె చీరతో ఉరి వేసుకుని ఉన్నాడు అని భాస్కర్ భార్య గూగులోత్ సరిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

# ఘనంగా ఎమ్మెల్యే డా.మురళీనాయక్ జన్మధిన వేడుక

నెల్లికుదురు,అక్టోబర్ 25, ప్రభాతవార్త

మహాబాద్ శాశనసభ్యులు డా.మురళీనాయక్ జన్మధిన వేడుకను మండల,జిల్లా కాంగ్రేస్ పార్టీ నాయకులు,వివిధ గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ గ్రామశాఖల సభ్యులు బారీ స్థాయిలో హాజరుకాగ మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో ఘనంగా సోమవారం జన్మధిన కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.అనంతరం మండలంలోని గ్రామాల వారిగా విచ్చేసిన నాయకులు,కార్యకర్తలు జన్మధిన కేక్‌తో ఎమ్మె ల్యేకు శుభాకాంక్షలు తెలుపుతూ గ్రూపు పోటోలు తీసుకున్నారు.కాగ జన్మధిన కేక్‌ను వేదికపై మండల పార్టీ అద్యక్షులు గొల్లపల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షులు యాదవరెడ్డి,డిసిసి ఉపాద్యక్షులు గుగులోతు బాలాజీనాయక్,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,ఇట్టి దేవేందర్‌రెడ్డి,సుందర్‌నాయక్,వీరన్న నాయక్‌లతోపాటు పలువురు జన్మదిన కార్యక్రమానికి విచ్చేసి వేదిక దిగువన అశీన్నులై ఉన్న పత్రి ఒక్కరి సమక్షంలో కేక్‌ను కట్ చేసిన అనంతరం మిఠాయి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులుసత్యపాల్‌రెడ్డి,పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్,ఆకుతోట సతీష్,పట్నంశెట్టి నాగరాజు,మద్ది రాజేష్,పులి వెంకన్న, వెన్నం క్రాంతిలతోపాటు బారీ సంఖ్యలో నాయకులు,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ఐఎఫ్‌టియు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త:




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల కనీస వేతనాలను రూ.26వేలకు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు రామగుండం ఎన్టీపీసీ ఏరియాలోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ప్రజలకు సేవలు అందజేస్తున్న కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్, స్కీం కార్మికులకు అనేక సంవత్సరాలు నుండి వేతనాలు పెంచకుండా నిరక్ష్యం వహిస్తూ వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని, ఉద్యోగ భద్రత కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, సుప్రీం కోర్టు సూచించిన లెక్క చేయకుండా ప్రభుత్వాలు ఈ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. సింగరేణితో సహా అన్ని రంగాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను తక్షణమే పర్మనెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26వేలు !!నిర్ణయించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పని విధానాన్ని అమలు చేయకుండా కార్పొరేట్లకు తాబేదారులుగా మారి 10 గంటల నుండి 12 గంటల వరకు కార్మిక వర్గంపై పని భారం మోపుతున్నారని అన్నారు. ఈ కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఇతర చట్టబద్ధ హక్కులు కల్పించాలని కోరారు. !!కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చిలుక శంకర్, నాయకులు ఐ.రాజేశం, ఎం.దుర్గయ్య, బి.బుచ్చయ్య, పుట్టపాక స్వామి, ఆర్.రాయమల్లు, గుండు రాజయ్య, దుర్గం రవీందర్, ఎస్.రవి, జి.కుమార్, డి.నర్సయ్య తదితరులున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలి

జిల్లా ఉపాధ్యక్షులు జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి




**భువనగిరి రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** స్థానిక సంస్థల జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో భారతీయ రెడ్డి జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జైనపల్లి శ్యాంసుందర్ రెడ్డి తెలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల అధ్యక్షులు చీర్క సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు, మండల ఇంచార్జ్ జైనేపల్లి శ్యాంసుందర్ రెడ్డి , ఎన్నికల ఇంచార్జ్ క్యాసాని శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గ్రామంలో నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ అభ్యర్థులు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రతి కార్యకర్తను కలుపుకుంటూ వెళ్లి గేలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తుక్కపురం గ్రామానికి చెందిన పొట్ట రాజశేఖర్ ప్రధానమంత్రిగా చేస్తున్న అభివృద్ధి పథకాల పట్ల ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసు కున్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాటూరు అనిల్ గౌడ్ . మండల సీనియర్ నాయకులు మట్టాంజనేయులు గౌడ్, కొత్తపల్లి చంద్ర శేఖర్, బుగ్గ దేవేందర్,భూక్య నరేష్ నాయక్, మాణిక్యం రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, శ్రీకాంత్, వివిధ గ్రామ శాఖల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కోరుట్ల బజార్ పోస్ట్ ఆఫీస్ రద్దుపై వినతి పత్రం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో రెండు పోస్టాఫీసులు ప్రజలకు సేవలు అందిస్తుండగా, ఇటీవల బజార్ పోస్టాఫీస్‌ను తొలగిస్తున్నారన్న సమాచారం మేరకు తొలగిస్తున్నారన్న సమాచారం మేరకు సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ పోస్ట్మాస్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బజార్ పోస్టాఫీస్ అనేది ప్రజల దైనందిన జీవితంలో కీలకమైన సౌకర్యంగా ఉండేదని దీని రద్దుతో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ నసీర్ (ఎంపీజే) పట్టణ అధ్యక్షులు. అబ్దుల్ బారి, ఉపాధ్యక్షులు (ఎంపీజే), అడ్వకేట్ వసియోద్దీన్. నజీబ్ పాల్గొన్నారు.

## మండల అఖిల భారత యాదవ మహాసభ యూత్ శాఖ నియామకం

భీమారం, ప్రభాతవార్త :



అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో భీమారం మండలంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ యూత్ శాఖ నూతన కమిటీని ప్రకటించారు. జగిత్యాల జిల్లా యాదవుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించనున్న ఈ నియామకాలు సోమవారం రోజున భీమారం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. అఖిల భారత యాదవ మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ బీన వేణి ముఖేష్ ఆదేశాల మేరకు ఈ నియామకాలు జరిగాయి. అధ్యక్షులుగా తొట్ల మహేష్, మండల ప్రధాన కార్యదర్శిగా జాల మల్లేశం, ఉపాధ్యక్షులుగా భూపతి రంజిత్, కార్యదర్శి దండిగా మనోజ్, పంచాతి మనోజ్, జాల మనోజ్, అంగ గంగారాజం, తోట్ల మల్లికార్జున్ లు నియమితులయ్యారు. యూత్ శాఖ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తోట్ల మహేష్ మాట్లాడుతూ యాదవ సమాజం పురోగతికి అంకితభావంతో కృషి చేస్తానని స్పష్టం చేశారు. "యాదవ అభివృద్ధికి మా వంతు కృషి చేస్తాంమని, సమాజంలో యాదవులందరినీ అన్ని విధాలుగా ముందుకు తీసుకెళ్లి, వారికి సరైన గౌరవం, గుర్తింపు దక్కేలా కృషి చేస్తామని" అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షులు బండమల్లేష్, మేడిపల్లి మండల అధ్యక్షులు ఆదె రమేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బక్కన్న, భీమారం మండల అధ్యక్షులు రెబ్బస్ మల్లయ్య, మండల కార్యదర్శి బెనవేని రెడ్డి, దండిక మోహన్, తాలూకా గంగారం తదితర యాదవులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సలహాదారుతో జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణా రావు హైదరాబాదులోని నరేందర్ రెడ్డి స్వగృహంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్య లపై చర్చించి న్నట్టు ముఖ్యంగా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడినట్లు జువ్వా డి కృష్ణారావు తెలిపారు.

# కోరుట్ల వార్త



## పదేళ్ల తర్వాత కలుసుకున్న మన్నెగూడెం పూర్వ విద్యార్థులు

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలోని పూర్వ విద్యార్థులు పదేళ్ల తర్వాత సోమవారం రోజున మరొక్కసారి కలుసుకొని తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 201213 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. గ్రామంలోని శ్రీ సరస్వతి అగ్రికల్చర్ ఫామ్ హౌస్ ఈ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వేదికగా నిలిచింది. పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ ఈ కార్యక్రమానికి హాజరై ఉల్లాసంగా గడిపారు. భవిష్యత్తులో తమ లక్ష్యాలు, కొత్త ఆశయాల గురించి కూడా ఒకరికి ఒకరు తమ ఆలోచనలను వ్యక్తం చేశారు.ఈ సమావేశం పాత స్నేహబంధాలను మరింత బలోపేతం చేయడమే కాక, భవిష్యత్తుకు ప్రేరణగా నిలిచింది.

## కుక్క దాడిలో వృద్ధురాలికి తీవ్ర గాయాలు

భీమారం, ప్రభాతవార్త :






భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో స్థానిక ప్రజలకు వీధి కుక్కల నుండి ముప్పు పొంచి ఉంది. తాజాగా, గ్రామానికి చెందిన గంగు అనే వృద్ధురాలు కుక్క దాడిలో తీవ్రంగా గాయపడింది.

వివరాలలోకి వెలితే... మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగు (56) ఉదయం పూట ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా వీధి కుక్క ఇంటిలోకి చొరబడి ఆమెపై విచక్షణారహితంగా దాడి చేసింది. ఈ దాడిలో గంగు తలకు తీవ్రమైన గాయాలు అయ్యాయి.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే స్పందించి, ఆమెను చికిత్స నిమిత్తం జగిత్యాల సివిల్ హాస్పిటల్‌కు తరలించారు. కుక్కల బెడదపై ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రభుత్వ అధికారులు కానీ, రాజకీయ నాయకులు కానీ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ భానుప్రసాద్ రావు ను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల, ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు మాతృ మూర్తి ఇటీవల మరణించగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమ వారం హైదరాబాదులోని భాను ప్రసాద్ రావు స్వ గృహంలో ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ను పరామర్శించి, ఆయన తల్లి మృతిపట్ల సంతాపాన్ని ప్రకటించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో అన్నప్రాసన

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.

జగిత్యాల పట్టణంలోని కృష్ణా నగర్, మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రాలలో సోమవారం అన్నప్రాసన, సామూహిక శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరు నెలలు దాటిన చిన్నారులకు అన్నప్రాసన చేయించారు. గర్భవతులకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించి తీసుకోవాల్సిన పోషకాహారం, ఆరోగ్యపరమైన జాగ్రత్తలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దయావతి, యతీశ్వరి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

## డోర్ డెలివరీ సేవలు అభినందనీయం

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అత్యవసరం ఉన్నవారికి డోర్ డెలివరీ సేవలు అందించడం ఎంతో అభినందనీయమని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సిఐసిపికె సేవలు ప్రారంభించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జీవన్ రెడ్డి సిఐసిపికె సర్వీస్ పోస్టర్ విడుదల చేశారుఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ... ఆన్లైన్ డోర్ సర్వీస్ ఫుడ్ ఐటమ్స్ నిత్యావసర సరుకులు అన్నీ కూడా కస్టమర్స్ కి డోర్ డెలివరీ చేయబడే విదంగా సీఐ సీపీకే 3 ఇన్ 1 డెలివరీ సేవలు అందించడం హర్షనీయంవాస్తవంగా ప్రస్తుతం హైదరాబాద్ సిటీ లాంటి పెద్ద పెద్ద నగరాలలో ఫుడ్ ఐటమ్ కానీ ఇంకా ఏ ఇతర వస్తువులు అయిన ట్రాఫిక్ ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని కస్టమర్ ఇంటి నుండి అడుగు బయట పెట్టకుండా కావలసిన వస్తువు ఇంటి వద్దకు డోర్ డెలివరీ అందింపచేసే సర్వీస్ కల్పింప చేయబడడం అనేది గొప్ప విషయంరాబోయే రోజులలో ఎక్కువ ప్రాతినిధ్యం పొందుతుందిఅటువంటి సర్వీసులో భాగంగా సిపిసికే నిరుద్యోగ యువత వారు దీన్ని ఉపాధి మార్గంగా ఎంచుకొని జగిత్యాలలో ఈ ఆన్లైన్ సేవలు అందించడం హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను అందరు కూడా ఈ సేవలు వినియోగించుకోవాలిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గర్వంద నరేష్ , గుండ మధు , యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు భీరం రాజేష్ , బాస ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## గాయపడిన మాజీ ఉపసర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ బాల పెల్లి మాజీ ఉపసర్పంచ్ గంగారెడ్డి ని ప్రత్యర్థులు గాయపరచగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ వారిని స్వగృహం లో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని, అండగా ఉంటామని అదిర్యపడవద్దని భరోసా ఇచ్చారు వెంట నాయకులు ముప్పాళ్ళ రామచందర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, రౌతు గంగాధర్ మల్లారెడ్డి ప్రకాష్, రాజేశ్వర్ రెడ్డి ,గుంటీ రవి, బొద్దు దామోదర్, మహేష్ ,రాధా కిషన్ , కడ మహేష్, ప్రవీణ్, మల్లేశం ఉన్నారు.

## యువత స్వయం ఉపాధి సమాజానికి మేలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జిపాక్ ఇండియా మొదటి ఫుడ్ గ్రోసెరీ ఈ కామర్స్ త్రీ ఇన్ వన్ ప్లాట్ ఫామ్ 9 టు 19 మినిట్ డెలివరీ అప్ వారి జగిత్యాల జోన్ లక్కి డ్రా 50 రూపాయల కూపన్ విమొదటి బహుమతి లక్ష రూపాయలు రెండవ బహుమతి 60 వేల రూపాయలు మూడవ బహుమతిగా 30 వేల రూపాయలు ప్రారంభోత్సవ పోస్టర్ ను జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరూ జిపాక్ సేవను వినియోగించుకోవాలన్నారు. కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ ఏఎంసీ ఛైర్మెన్ నక్కల రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ కోరే గంగమల్లు,మాజీ సర్పంచ్ ప్రకాష్,గడ్డం గంగారెడ్డి,నక్క హరీష్, జిపాక్ జగిత్యాల సభ్యులు రవితేజ,సతీష్,సాయి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు

### అన్యాయంగా కేసులు

### నమోదు చేస్తున్నారు

### ఫిర్యాదు చేయడానికి వెళితే

### బాధితులపై కేసులు

### సీఎం రేవంత్ రెడ్డికి

### డిజిపి కి ఫిర్యాదు

### పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



బాధితులు కాంగ్రెస్ కార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళితే బాధితులపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో సోమవారం మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశ నిర్వహించారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన మెడికల్ ఎవిడెన్స్ లో క్లియర్ సాధారణం అని పెర్కొన్నారు.2014 నుండి 2023 వరకు స్వేచ్ఛ సమానత్వం కరువై,నిర్బంధం తీవ్రతరం కావడం, టీ ఆర్ ఎస్ నియంతృత్వ పోకడతోప్రజలు మార్పు కోరుకొని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం తో రాష్ట్రంలో ప్రజాస్వామ్యయుత వాతావరణం నెలకొన్నప్పాటికి జగిత్యాల లో మాత్రం బీఆర్ ఎస్ పోకడ కొనసాగుతోంది అన్నారు.పోలీస్ యంత్రాంగం కాంగ్రెస్ కార్యకర్తల పై తప్పుడు కేసులు నమోదు చేసిన పోకడ ఇంకా కొనసాగుతోంది అన్నారుబాలేపల్లి లో బిల్లు చెల్లింపు విషయంలో జాయింట్ పవర్ అంశంలో సర్పంచ్ భూపతి రెడ్డి పై దాడి తో అతడి కాలు విరిగినా విషయం తెలిసిందే అన్నారుబాలేపల్లి ఉప సర్పంచ్ బొక్కల గంగారెడ్డిసర్పంచ్ భూపతి రెడ్డితోపాటు రేవంత్ రెడ్డి పై దాడి చేసిన మాట వాస్తవం అని మేజిస్ట్రేట్ ఎదుట అంగీకరించడంతో 10 వేల జరిమానా విధించారు. జరిమానా సైతం చెల్లించారు. అన్నారుబీ ఆర్ ఎస్ పాలనలో కాంగ్రెస్ కార్యకర్తల పై దౌర్జన్యం జరగడం ఎంతవరకు సమంజసం అన్నారుప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పటికీ అదే దౌర్జన్యం కొనసాగుతోంది. అన్నారుబాలేపల్లి రేవంత్ రెడ్డి పై గంగా రెడ్డి అనుచరులు బండల తో దాడి చేశారు. దీంతో కార్తీక్ అనే మధ్య వర్తి తగిలింది అన్నారురేవంత్ రెడ్డి పై పారతో దాడి చేసే ప్రయత్నం జరిగింది. అన్నారురేవంత్ రెడ్డి పై దాడి చేస్తున్నారని గ్రామం లో శాంతి నెలకొల్పాలని డయల్ 100కు గ్రామస్థుడు మల్లేశం అనే వ్యక్తి కాల్ చేశాడు. అన్నారుపోలీసులకు సంచారం ఇచ్చిన తొందరీ మల్లేశంను, మధ్యవర్తిగా ఉన్న తిరుపతి రెడ్డి నీ నేరస్థుడిగా కేసు నమోదు చేశారు అన్నారు.పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి జ్యుడీషియల్ కస్టడీ పంపించారు. అన్నారు గంగా రెడ్డి తనను భూపతి రెడ్డి రేవంత్ రెడ్డి బండ రాయితో కొట్టాడని కుట్రపూరితంగా ఫిర్యాదు చేస్తే ఎటువంటి విచారణ చేపట్టకుండా కేసు పెట్టడం తో 307 కింద కేసు నమోదు చేశారు. అన్నారుమెడికల్ ఎవిడెన్స్ లో క్లియర్ సాధారణ గాయంగా పేర్కొన్నప్పటికీ హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. అన్నారుబీ ఆర్ ఎస్ పాలనలో 2023 లో గ్రామ పంచాయతీ ఆవరణలో ఇద్దరు బండ రాళ్లతో కొట్టుకున్నారని కాంగ్రెస్ కార్యకర్త పై 307, బీ ఆర్ ఎస్ 324 కేసు నమోదు చేశారు . అన్నారురాష్ట్రంలో బీ ఆర్ ఎస్ రాజ్యం నడుస్తుందా... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు రక్షణ లేకపోతే ఎవరికి రక్షణ కల్పిస్తుంది. అన్నారు.2023 లో గంగా రెడ్డి పై కేసు నమోదు చేసిన ఎస్సై అదే ఎస్సై ప్రస్తుతం ఉండి కూడా పూర్వపు కేసు పై పూర్తి అవగాహన ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి పై కేసు పై కేసు నమోదు చేసి, జ్యుడీషియల్ కస్టడీ పంపించారు. అన్నారుఅసలు ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లో ఉందా.. కాంగ్రెస్ ప్రభుత్వం బీ ఆర్ ఎస్ ఉందా తెలియడం లేదన్నారునిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని డీఎస్పీ, సీ ఐ, ఎస్సై కి దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారుజగిత్యాల లో సంఘటనలనుడీ జి పి దృష్టికి తీసుకెళ్తాను.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాను.. అన్నారుజైలులో వ్యక్తి కుటుంబ సభ్యులను బెదిరిస్తున్నారు. ఎంతవరకు సమంజసం అన్నారురాయికల్ లో కాంగ్రెస్ కార్యకర్త పై దాడి చేసి, అతడి పైనే కేసు నమోదు చేశారు. అన్నారుఅనాడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పై దౌర్జన్యం కొనసాగుతోంది. అన్నారురేవంత్ రెడ్డి ప్రాణ రక్షణ కోసం పోలీస్ స్టేషన్ కు వస్తే అరెస్ట్ చేస్తారా అని మండిపడ్డాడుఈ విషయాన్ని రాష్ట్ర డీ జీ పి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తాను...అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్ చలగల్ రాజేందర్ పొలాస నందయ్య రాధా కిషన్, రమేష్ బాబు కళ్ళపెల్లి దుర్గయ్య చాంద్ పాషా దామోదర్ రెడ్డి మైపాల్ పాల్గొన్నారు

# గ్రూప్ వన్ సాధించిన నలంద డిగ్రీ కళాశాల విద్యార్థిని

### అభినందించిన

### ఎమ్మెల్యే, డి.ఎస్.పి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ వన్ ఫలితాల్లో నలంద డిగ్రీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని సివిల్ సర్వీసెస్ కోచింగ్ తీసుకుంటున్న సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామానికి చెందిన డి ప్రతిభ డిఎస్పీగా ఎంపికైన సందర్భంగా కళాశాల అధ్యాపకులు కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ లు ప్రతిభను సన్మానించారు. తరువాత ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని కలవగా ప్రతిభను అభినందిస్తూ తన నియోజకవర్గం నుంచి ఒక మహిళ డిఎస్పీగా ఎన్నిక కావడం తనకు కూడా గర్వకారణమని, నియోజకవర్గంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులంతా ప్రతిభను ఆదర్శంగా తీసుకొని రాబోయే రోజుల్లో జగిత్యాల నియోజకవర్గం నుంచి మరింత మంది సివిల్ సర్వీసెస్, గ్రూప్ వన్ కేడర్లో ఉద్యోగాలకు ఎన్నికై ప్రజలకు సేవ చేయాలని, మన నియోజకవర్గాన్ని ఉద్యోగాల సాధనలో కూడా ముందు వరుసలో ఉంచాలని అందుకు అవసరమైన సహాయాన్ని, ప్రోత్సాహాన్ని అందించడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని తెలియజేశారు. తదనంతరం జగిత్యాల డిఎస్పి రఘు చందర్ నీ మర్యాదపూర్వకంగా కలవగా వారు ప్రతిభను అభినందిస్తూ యూనిఫామ్ సర్వీసులో ఉండే గొప్పతనాన్ని ప్రజలకు సేవ చేసే విధానాన్ని, అలాగే రాజకీయ ఒత్తిళ్ళను, ఉద్యోగంలో ఎలా అధిగమించాలి అనే విషయాలపై తన సలహాలను సూచనలను చెప్పారు. ప్రస్తుత సమాజంలో గతంలో కంటే క్రైమ్ చేసే పద్ధతుల్లో తేడా ఉండడం వల్ల మనం కూడా అప్డేట్ కావాలని, ఒత్తిడితో కూడుకున్న ఉద్యోగమైన మన జ్ఞానమే మన బలం కనుక న్యాయపరంగా, చట్టపరంగా ముందుకు వెళితే ఎలాంటి ఇబ్బందులు రావని తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రతిభ మాట్లాడుతూ తాను ఈ ఉన్నత ఉద్యోగం సాధించడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చి, మంచి గైడెన్స్ ఇచ్చిన నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద నరేష్ కి, తనకు విద్య నేర్పిన గురువులకు ఎప్పటికీ రుణ పడి ఉంటానని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రైతు డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి.
రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.
కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.

మెట్ పల్లి,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ప్రకటించిన రైతు డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలని,వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు హామీలు నెరవేర్చక, రైతులను మోసం చేస్తున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సోమ వారం విలేఖరుల సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ.. నేటికి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో,రైతులు దళారులను ఆశ్రయించడంతో నష్టపోతున్నారని, ప్రభుత్వమే మొక్కజొన్న మద్దతు ధరకు అదనంగా బోనస్ ఇచ్చి,క్వింటలకు రూ. 2800 ప్రకటించాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో మొక్క జొన్న రైతులు పడుతున్నటు వంటి కష్టాలను తీర్చేటటువంటి బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని,రైతులు కష్టపడి పండించినటువంటి మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు రూ.1800 లకు కూడా కొనడం లేదన్నారు.ఇలాగే కొనసాగితే ప్రైవేటు వ్యాపారులు ధర ఇంకా తగ్గించి రూ.1600 లకు కొనే పరిస్థితి వస్తుందని, వర్షాలు పడు తున్నందున చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక తడిచిపోయే ప్రమాదం ఉండటం తో రైతులు పంటను దిక్కులేక దళా రులకు అమ్మే పరిస్థితి వచ్చిందని తెలిపారు. ఇదే ఆసరాగా చేసుకొని ప్రైవేట్ వ్యాపా రులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారని, రైతులను మోసం చేస్తున్న ప్రైవేట్ వ్యాపారులకు చెక్ పెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ముందుకు వచ్చి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట అన్ని పంటలను మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రూ.2800 లకు మొక్కజొన్న పంట కొనాలి...కానీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడం వల్ల ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు ఇస్తున్న ధరతో రైతు ఎకరానికి 1000 రూపాయలు నష్టపోతున్నాడని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క అలసత్వం,రైతులు అంటే లెక్కలేని తనం వల్ల ఇవాళ మక్క పండించే రైతులు ఇబ్బంది పడుతున్నారని, వర్షాలు పడుతున్నందున పంట తడిచిపోయే ప్రమాదం ఉన్నందున రైతులు దిక్కులేక ప్రైవేటు



వ్యాపారులను ఆశ్రయిస్తున్నా రన్నారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ గ్రామాన మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,రైతుల నుండి పంట వెంటనే కొనుగోలు చేయాలనీ సీఎం రేవంత్ రెడ్డి ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లను బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే రైతులను కూడదీసి బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వం పై పోరాడాల్సి వస్తుందని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి,కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,నోముల లక్ష్మారెడ్డి, సిరిపూర్ పిఎసిఎస్ చైర్మన్ అంజిరెడ్డి, జెడి సుమన్,ఏలేటి చిన్నారెడ్డి,భాస్కర్ రెడ్డి,పీసు తిరుపతి రెడ్డి,రాజా గౌడ్,జగన్,తదితరులు పాల్గొన్నారు.

# గంగోత్రిది హత్య..ఆత్మహత్య ?

## మిస్టరీ వీడని నవవధువు మృతి

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** ప్రేమించుకుని పెళ్లి చేసుకున్న నవ దంపతుల జంట పట్టుమని పది రోజులు గడవక ముందే నవవధువు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామంలో చోటుచేసుకుంది. ఎర్దండి గ్రామానికి చెందిన బోధస్ గంగోత్రి 22 అదే గ్రామానికి చెందిన అల్లేపు సంతోష్ లు ఒకరినొకరు ఇష్టపడి ప్రేమించు కున్నారు. వీరి ప్రేమ విషయం ఇరు కుటుంబాల పెద్దలకు



తెలపడంతో, పెద్దల అంగీకారంతో గత నెల 26న ఇరువురికి వివాహం జరిగింది. కాగా దసరా పండుగ సందర్భంగా గంగోత్రి భర్త సంతోష్ తో పండుగను సంతోషంగా జరుపుకునేందుకు తల్లి గారి ఇంటికి వచ్చింది. అక్కడ రాత్రి భోజన సమయంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. అదే రోజు రాత్రి సంతోష్ వాళ్ళ ఇంటికి వెళ్లిన గంగోత్రి ఈనెల 3 న ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తల్లి గారి ఇంట్లో గొడవ, అత్తగారింట్లో ఆత్మహత్య దీంతో నవవధువు గంగోత్రి మృతి మిస్టరీగా మారింది. గొడవను మనసులో పెట్టుకొని మనస్థాపంతో ఉరి వేసుకొని చనిపోయిందా ? లేక మరి ఏదైనా ఇతర కారణాలు ఉన్నాయా, ఆత్మహత్యనా లేక హత్యనా అనే కోణాల్లో అనుమానం ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. తల్లి గారి ఇంట్లో గొడవ, అత్తగారింట్లో ఆత్మహత్య వెనుక ఆంతర్యం ఏమిటి అని గ్రామంలో చర్చనీయా అంశంగా మారింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి దర్యాప్తును ముమ్మరం చేస్తున్నారు. గంగోత్రి మృతి చెంది ఐదు రోజులు గడిచిన గంగోత్రిది హత్య, ఆత్మహత్య అని ఇంతవరకు తేలలేదు. ప్రేమించి పెళ్లి చేసుకున్న జంట మధ్య చంపుకునే అంత ఉద్దేశం ఉన్నదా? లేక క్షణికా విషయంలో తీసుకున్న నిర్ణయము అని తేడాల్సి ఉంది. ఏది ఏమైనా నిండు నూరేళ్లు కలసి జీవించవలసిన జంట అర్ధాంతంగా పెండ్లి జరిగి10 రోజులు గడవకముందే నవ వధువు మృతి చెందడం పట్ల ఇరు కుటుంబాలతో పాటు గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

# మక్కల కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి మంత్రికి వినతి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మొక్కజొన్న రైతుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వ మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని రాష్ట మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ల దృష్టి కి తీసుకువెళ్లినట్లు మెటుపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు త్రీవ్రంగా నష్టపోతున్నారని ,రైతులు కష్టపడి పండించి నటువంటి మొక్కజొన్న పంటను ప్రైవేట్ వ్యాపారులు క్వింటాలుకు రూ.1800 లకు కూడా కొనడం లేదని తెలిపినట్లు పేర్కొన్నారు.వర్షాలు పడుతున్నందున చేతికొచ్చిన మొక్కజొన్న పంటను రైతులు నిలువ చేసుకునే పరిస్థితి లేక తడిచిపోయే అవకాశం ఉండటంతో.. ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు రైతుల దగ్గర మొక్కజొన్న పంటను కొనుగోలు చేస్తున్నారనే విషయాన్ని వారి దృష్టి కి తీసుకుపోగా స్పందించి.. త్వరలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారని తెలిపారు.

# మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

మల్లాపూర్ ప్రభాతవార్త

మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ముత్యంపేట గ్రామంలో పలు కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరామర్శించారు. అధర్యపడవద్దని స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలు మనకి వైస్ ఎంపీపీ గౌరు నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చింతల రమేష్, విజయ్, ఎర్రగంగారం,నాగరాజు, రంజిత్.,రాకేష్, రాజాం,కట్కామ్ జలంధర్ నరేష్,శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు



# మెట్ పల్లి వార్త

# ప్రభుత్వ మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ మక్కల కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో రైతులు రూ.5 నుండి 10 వేల రూపాయలు నష్టపోతున్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని జిల్లా రైతు ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు.పట్టణంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..మొక్కజొన్న కు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా..కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న రైతుల అవస్థలు దృష్టిలో ఉంచుకుని వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, లేదంటే జిల్లా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శనలు చేస్తామని పేర్కొన్నారు.ఈసమావేశంలో రైతు ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నల్ల రమేష్ రెడ్డి,నాయకులు గూడ పాపన్న,సందయ్య,మారు మురళీధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని గోదురు గ్రామంలో ఇటీవల టిఆర్ఎస్ నాయకులు చల్ల దేవదాస్ తల్లి మరణించడంతో సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరమర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త రాజమణి భర్త ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, కంఠం రమేష్, జెడి సుమన్, దశరథ్ రెడ్డి, వెంకటస్వామి, నల్ల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల శిక్షణ తరగతులు పరిశీలించిన ఆర్డీవో:

**ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 06 ప్రభాతవార్త:**


ఎన్నికల సిబ్బందికి సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. మండల కేంద్రంలోని రైతు వేదికగా పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న



పోలింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్లకు సోమవారం మండల కేంద్రంలోని రైతువేదిక క్లస్టర్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓలు, ఏపీఓలు ఎన్నికల నిర్వహణపై థీరీ, ప్రాక్టికల్ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఎంఎస్ఓ రాజారాం, ఎంపీడీవో రాములు నాయక్, ఎమ్మార్వో లావణ్య, ఎంఈఓ మహదేవ్ రెడ్డి, ఎంపీఓ పద్మావతి, సూపరింటెంట్ లోకేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం!!

## అభ్యర్థుల గెలుపుకు కలిసికట్టుగా కృషి చేయాలి.. నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలలో టికెట్ల కేటాయింపు అధిష్టాన నిర్ణయమే శిరోధార్యం అని సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ అధ్యక్షతన సోమవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యకర్తలతో సమావేశము నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. ఆశావాహులు ఎందరో ఉంటారు కానీ అందరికీ రిజర్వేషన్లు అనుకూలించకపోవచ్చునని పార్టీ అధిష్టానము ఎవరిని సూచించిన అందుకు కట్టుబడి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని కోరారు. పార్టీలో అందరికీ ఏదో ఒక రోజు అవకాశం వస్తుందని తెలిపారు. ప్రభుత్వము అమలు చేసిన గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్టీలో ఎంతోమంది ఆశావాహులు ఉన్నప్పటికీ రిజర్వేషన్లు అనుకూలించకపోవడం, అభ్యర్థులను ఎవరిని సూచించిన పార్టీ అధిష్టానానికి కట్టుబడి పని చేయాలన్నారు. సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, నాయకులు పర్శ హనుమాన్లు లతోపాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. పార్టీలో పనిచేసిన వారికే అవకాశం కల్పించాలిఎన్నో సంవత్సరాలుగా పార్టీలో పనిచేసిన వారికి స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం కల్పించాలని మండలంలోని న ర్మాల గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మల తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు ఆగయ్య లు నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో డిమాండ్ చేశారు. సీనియర్లు కాదని ఇప్పుడిప్పుడే పార్టీలోకి వచ్చిన వారికి టికెట్టు కేటాయిస్తే ఓడిపోవడం ఖాయమని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా పార్టీలో పని చేస్తున్న సీనియర్లకు అవకాశం కల్పించాలని కోరారు. ఎవరికి అవకాశం ఇవ్వాలో పార్టీ అధిష్టానము చూస్తుందని తాను చేసేదేమీ లేదని వారికి వివరించారు. ఇప్పుడు వచ్చిన వారికి అవకాశం కల్పిస్తే పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం ఖాయంగా మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో తేల్చి చెప్పడం ఇక్కడ విశేషం.

## దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్ష

### 5000 రూపాయల జరిమానా



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ న్యాయమూర్తి ఏ ప్రవీణ్ గారు గురువారం తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కె కృష్ణ గారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సిరిసిల్ల చెందిన ఆడెపు లక్ష ్మణ్ తేది 7 10 2017 నాడు కళ్యాణ లక్ష ్మి ఫంక్షన్ హాల్ లో కొడుకు ప్రశాంత్ వివాహం సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు వారి ఇంటికి తాళం వేసి పోయినాడు, రెండు గంటలకు ఇంటిలో కిరాయికి ఉన్నవారు భోజనాల అనంతరం వచ్చి చూడగా ఇంటికి వేసిన తాళం పగలగొట్టబడి తలుపులు తెరిచి ఉన్నవి అని వారికి సమాచారం అందించారు. వెంటనే వారు వచ్చి చూడగా హాలులో మరియు బెడ్ రూమ్ గల ఇనుప బీరువాల తాళాలు తెరిచి ఉండి సామాన్లు చిందర వందరగా పడి వేసి ఉన్న ఈ బీరువాలో గల బంగారం మువ్వల హారం 4 తులాలు , ఒక బంగారు కమ్మలు జత, ఒక రింగ్, ఒక నాగపని బంగారు, వీటి మొత్తం విలువ అందాదా 80 వేల రూపాయలు కనిపించలేదని ఫిర్యాదు చేశారు. గుర్తుతెలియని దొంగలు పగలు వారి ఇంటి తాళం పగలగొట్టి చొరబడి బంగారు నగలు ఎత్తుకు పోయినరని ఆడెపు లక్ష ్మణ్ అను అతను పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్ఐ అంజయ్య కేసు నమోదు చేశారు. సీఐ శ్రీనివాసరావు దొంగతనం చేసిన నిందితులను పట్టుకొని రిమాండ్కు తరలించి అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసినారు తర్వాత శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ ఎనిమిది మంది(8) సాక్షులను ప్రవేశపెట్టినారు ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చేలుమల సందీప్ వాదించగా కేసు పూర్వపారాలు పరిశీలించిన న్యాయమూర్తి ఏ. ప్రవీణ్ నేరస్తులు బొడ్డు సాయి , పూదరి రాజులకు మూడు సంవత్సరాల కఠిన కారాగారా జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికి 5000 రూపాయల జరిమానా విధించడం జరిగిందని సిరిసిల్ల పట్టణ సి ఐ కృష్ణ తెలిపారు.

## మున్నూరు కాపు సంఘ అధ్యక్షులుగా రాజేందర్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండల కేంద్రంలోని చత్రపతి మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా వేషాల రాజేందర్ సోమవారము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్నూరు కాపు సంఘ సభ్యులు సమావేశమై అధ్యక్షులతోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా, చల్లాపురం దేవయ్య, పొన్నాల అంజయ్య, అక్క పెల్లి బాలయ్య, నాయకాపు నరసింహులు, ప్రధాన కార్యదర్శిగా పల్లె శ్రీనివాస్, కోశాధికారి గా వేశాల రాజు, సంయుక్త కార్యదర్శిగా పొన్నాల సంతు, ఆకుల ప్రశాంత్, కొట్టే బాలరాజు, , సలహాదారులుగా, మున్నూరు కాపు రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి కూర సురేష్, మాజీ అధ్యక్షుడు పరుశరాములు వేషాల రమేష్, సత్యనారాయణ, వేషాల రామచంద్రం, చిన్న రామచంద్రంలను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగాఅధ్యక్షుడు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.






## గ్రామాల్లో ఎన్నికల దావత్‌లు షురూ

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ఎన్నికల కమీషన్ విడుదల చేసిన మరుసటి రోజు నుండే గ్రామాల్లో సుక్క ముక్క మొదలైంది. ఆశావాహులు ప్రతి ఓటర్ ను అప్పటికే పేరుతో పలకరించడం మొదలు పెట్టారు. ఎక్కడ లేని ప్రేమ ఒలకబోస్తూ మచ్చిక చేసుకోవడం మొదలు పెట్టారు. మండలములోని 35 గ్రామ పంచాయతీలుండగా మొదటగా జరిగే మండల, జిల్లా ప్రాదేశిక ఎన్నికల కోసం సమాయత్త మోతున్నారు. 14 మండల ప్రాదేశిక ఒక జిల్లా ప్రాదేశిక స్థానానికి అధికారులు రిజర్వేషన్ లుఅధికారికంగా వెల్లడించారు. ఒక్కొక్క మండల ప్రాదేశిక స్థానం నుండి కనీసం 4 నుండి 5 గురు అభ్యర్థులు పోటీ లో ఉండే అవకాశాలు మెండుగా కనబడుతున్నాయి. గతములో లేని విధంగా ఈ సారి ఎంపి టిసి స్థానాలకు పోటీ విపరీతంగా ఉండే అవకాశం ఉంది. ఇక ఇప్పటి నుండి ఎన్నికలు ముగిసే వరకు ఓటర్ దేవుళ్ళకు నిత్య పండుగ లాగా ఉందని ఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. బీసీ రిజర్వేషన్ 42శాతం గురించి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానము 8న తీర్పు వెలువరించక ముందే ఎన్నికల కమీషన్ విడుదల చేసిన రిజర్వేషన్‌ల ప్రకారం ఆశావాహులు అత్యంత ఉత్సాహన్ని చూపుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకొని రోజు దావతులు ఏర్పాటు చేస్తూ మచ్చిక చేసుకునే పనిలో పడ్డారు. దీన్ని బట్టి చూస్తే గతములో పెట్టిన ఎన్నికల ఖర్చు కంటే ఈ సారి మూడింతలు పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏది ఏమైనా కోర్టు తీర్పు కోసం వేచి చూస్తే బాగుంటుందని గ్రామాలలో చర్చించుకుంటున్నారు.



## గ్రీవెన్స్‌డేలో 18 ఫిర్యాదులు స్వీకరణ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌డే కార్యక్ర మానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 18 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీ లించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

## కళింగ వాహనంపై స్వామివారి ఊరేగింపు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా ఆలయంలో హోమాలు, పూర్ణాహుతులు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామివారిని మాడవీధులలో కలింగ వాహనంపై ఊరేగింపు చేశారు. రాత్రి 9 గంటలకు స్వామివారిని పొన్న సేవపై ఊరేగించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగీతం శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోటీ చేసే అభ్యర్థులకు నామినేషన్ పత్రాలపై అవగాహన

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలకు సంబంధించిన అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం జగిత్యాల కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ లో పోటీ చేయు అభ్యర్థులకు నామినేషన్ పత్రాలకు సంబంధించి ఆర్వో, ఏఆర్వో లకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి స్థానిక ఎన్నికల్లో ఎలాంటి లోటుపాట్లు జరుగకుండా, నిబద్ధతతో, క్రమశిక్షణతో ఎన్నికలు నిర్వహించాలని అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు క్షేత్ర స్థాయిలో న్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్, సంబంధిత అధికారులు, ఆర్వో, ఏ ఆర్వో లు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## మందుబాబులకు అడ్డాగా మారుతున్న ప్రభుత్వ పాఠశాల

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ జాబితాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రైమరీ పాఠశాల లో సాయంత్రం తర్వాత అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయి ఈ మందుబాబుల కారణంగా విద్యార్థులు పాఠశాలలకు రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు పాఠశాలకు పహరి గోడ లేకపోవడంతో ఈ మందుబాబులు పాఠశాలలో బీర్ సీసాలు పగులగొట్టి వెదజల్లుతున్నారని దీనివల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు దీనిపై పోలీస్ శాఖ పెట్రోలింగ్ నిర్వహించి ఆకతాయిలను పట్టుకొని, శిక్షి ంచాలని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు

## మాదిగలకు మంత్రి పొన్నం బహిరంగ క్షమాపణ చెప్పాలి

### మాదిగల ఆత్మగౌరవాన్ని, దెబ్బతీసిన పొన్నం ప్రభాకర్

### మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఎమ్మార్పీఎస్ నేతలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాదిగల ఆత్మగౌరాయాన్ని దెబ్బతీసే విధంగా మంత్రి పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై చేసిన వాక్యాలు సరికాదని యావత్ మాదిగ జాతిని కించ పరిచేలా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపన చెప్పాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు దూమల గంగారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హైదరాబాద్ లోని "జూబ్లీహిల్స్" లో జరిగిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా సహచర మంత్రి అయినా అడ్లూరి లక్ష్మణ్ ని కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. 24, గంటల్లో బహిరంగ క్షమాపణ చెప్పకుంటే "పద్మ శ్రీ" మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పొన్నం దిష్టిబొమ్మను దహనం చేసి తన కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. మాదిగలకు, డబ్బులు, పదవుల కన్నా ఆత్మగౌరవమే ముఖ్యమని ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పొన్నం ప్రభాకర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, చెట్టుపల్లి లక్ష్మణ్, జిల్లా నాయకులు నక్క సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లే అనిల్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొల్లారం దివాకర్, కో ఇంచార్జి పోడేటి సునీల్, దయ్యాల హనుమంతు, కొల్లూరు సురేందర్, న్యాతరి రమేష్, రమేష్, గంగాధర మధుకర్, చలిగంటి శ్రీధర్, గంగాధర సునీల్, న్యాతరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో కాషాయ జెండాను ఎగుర వేద్దాం

### అత్యధిక స్థానాలు మన బీజేపీ వే

### బీర్పూర్ మండల అధ్యక్షుడు ఆడేపు నరసయ్య

బీర్ పూర్ ప్రభాత వార్త.




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సన్నాహక సమావేశం బిజెపి మండల అధ్యక్షుడు ఆడేపు నరసయ్య , జిల్లా కార్యదర్శి పాత రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు, జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 6 గ్యారంటీ ల పేరుతో కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను బి ఆర్ ఎస్ అవినీతి పాలనను ప్రజలకు వివరించి త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో కాషాయ జెండాను ఎగురవేయాలని ఆదివారం రోజున తుంగూరు గ్రామంలో జరిగిన బిజెపి కార్యకర్తల సమావేశంలో తీర్మానం చేసుకొని కార్యకర్తలకు గెలుపే ధ్యేయంగా పిలుపునిచ్చారు. మండల అధ్యక్షుడు ఆడేపు నర్సయ్య అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, ఎంపీటీసీ ,జెడ్పిటిసి ఆశావాహులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి హాజరైన జిల్లా కార్యదర్శి పాత రమేష్, మండల అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ అభివృద్ధి కోసం కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు చేసింది ఏమి లేదని విమర్శించారు. 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తుందని వారు తెలిపారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలు కావస్తున్న పంచాయతీలు స్థానిక సంస్థల ఎన్నికలు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలో లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని ఆలోచనలతో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే రాష్ట్రంలో ప్రజలకు అమలు అవుతున్న పథకాలను తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు ఆయా గ్రామాల బూత్ అధ్యక్షులు ఆయా గ్రామాల కార్యకర్తలు ఎంపీటీసీ, జెడ్పిటిసి పోటీ దారుల ఆశావహులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ నాగపూర్ నుండి హైదరాబాద్ డి పి ఆర్ పై వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రీన్ ఫీల్డ్ నాగపూర్ హైదరాబాద్ హైస్పీడ్ కారిడార్ అభివృద్ధికి డీటేల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీ పి ఆర్)!!వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తెలంగాణ రవాణా , రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ సెక్రటరియేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. మహారాష్ట్ర మరియు తెలంగాణ రాష్ట్రంలో విజన్ 2047 లో భాగంగా జాతీయ రహదారుల మాస్టర్ ప్లాన్ కింద నాగపూర్ నుండి హైదరాబాద్ వరకు హై స్పీడ్ కార్ అభివృద్ధికై డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ విధానం కోసం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, జగిత్యాల నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఆర్డీవో మధుసూదన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# దేశ రక్షణకు హిందూ సంఘటన అవసరం

### ఆర్ఎస్ఎస్ విభాగ్ సంగ్ చాలాక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి

బీర్ పూర్ ప్రభాత వార్త.

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని మంగేల గ్రామంలో ఆర్ఎస్ఎస్ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సమాజ సర్వాంగీన వికాసమే ధ్యేయంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బీర్పూర్ మండల మంగేళ శాఖ ఆధ్వర్యంలో సోమవారం సంఘ్ శతాబ్ది సందర్భంగా విజయదశమి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చుట్టుప్రక్కల గ్రామాల ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా సంగ్ చాలాక్ డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమం గురించి మాట్లాడుతూ దేశభక్తి, హిందూ సంఘటనతోనే దేశ రక్షణ సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను ప్రతి ఒక్కరు ఆదరించాలని తమ ఇళ్లలో కూడా ఆచరింపజేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తి పరివర్తన ద్వారానే సమాజ పరివర్తన జరుగుతుందని, సంఘ పనితీరు వివరిస్తూ సంఘం యొక్క నిత్యాశాఖ ద్వారా జాతీయ భావాలు కలిగిన దేశభక్తులను తయారు చేస్తోందని అటువంటి మహోన్నత జాతీయవాద వ్యక్తుల ద్వారానే దేశం విశ్వగురు స్థానం వైపు అడుగులు వేస్తోందని డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఆర్ఎస్ఎస్ పలు విభాగాల ద్వారా సేవా భావంతో ప్రజలలో దాతృత్వాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాల పెంపునకు కృషి చెయ్యాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

చిగురుమామిడి, ప్రభాత వార్త:

చిగురుమామిడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా గార్లతో కలిసి సోమవారం రోజున తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టర్ లను ఇతర రికార్డులను వెరిఫై చేశారు. ఎన్ సి డి క్లినిక్ లో అసంక్రమిత వ్యాధుల రికార్డులను పరిశీలించి అందులో అధిక రక్తపోటు, షుగర్ వ్యాధిగ్రస్తుల వివరాల నమోదును పరిశీలించి వారికి



మందులు ఇస్తున్న తీరును పరిశీలించారు. అవుట్ పేషెంట్ల తో మాట్లాడుతూ వారు అధిక రక్తపోటు, షుగర్ వ్యాధికి సంబంధించి ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మందులను వాడుతున్నారా అని అడిగి తెలుసుకుని అందరూ వాడుకోవాలని మందుల ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. వార్డులో చికిత్స పొందుతున్న ఇన్ పేషంట్లతో మాట్లాడుతూ వారికి అందుతున్న సేవలు గురించి తెలుసుకున్నారు. ఫార్మసీ స్టోర్స్ లో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందుల నిల్వాలను పరిశీలించారు. ఆరోగ్య మహిళ హెల్త్



క్యాంపులలో రీస్క్రీనింగ్ పూర్తి చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన అత్యవసర మందుల పరిశీలించారు. మొదటి కాన్పులను సిజేరియన్ చేయించుకోవడం వల్ల కలిగే సమస్యలను వివరించి సాధారణ డెలివరీల కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జరిగేటట్లుగా గర్భవతులను వారి కుటుంబ సభ్యులను ప్రోత్సహించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నార్మల్ డెలివరీ లను ఇంప్రూవ్ చేయాలన్నారు. తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ హెల్త్ వెల్నెస్ సెంటర్ ముల్కనూర్ సందర్శించి ఫార్మసీ స్టోర్ లో మందుల నిలువ వివరాలను పరిశీలించి, పలు రికార్డులను వెరిఫై చేసి సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఓ ఎంహెచ్ఎన్ డాక్టర్ సన జవేరియా, చిగురు మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్, ముల్కనూర్ ఎం ఎల్ హెచ్ పి మంజుల, సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు...

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామం లో ట్రాక్టర్, బైక్ ఢీకొన్న సంఘటనలో రామగిరి రాకేష్, నరేష్ అనే ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలు కాగా, ఒకరి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని సోమవారం స్థానికులు తెలిపారు. జగ్గయ్యపల్లి గ్రామంలో నుండి గడ్డిలోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ను ఓవర్టేక్ చేస్తుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి ట్రాక్టర్ కింద పడింది. రాకేష్ కుడికాలు నుజునుజ్జయిందని, నరేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు 108 వాహనం ద్వారా క్షతగాత్రులను కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.



# ఎన్‌సిడి న్యూ యాప్‌పై ఎంఎల్‌హెచ్‌పిలకు అవగాహన



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

సమగ్ర జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని మినీ సమావేశ మందిరంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌లకు తెలంగాణ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం యాప్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమంను, ఎన్‌సిడి (అసంక్రామిక వ్యాధులు) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.వాణిశ్రీ అన్నారు. ఈ శిక్షణలో ఎన్‌సిడీ స్క్రీనింగ్ నిర్వహించినప్పుడు కేసుల వివరాల నమోదు, పరీక్షల వివరాలు , చికిత్స, రెఫరల్ వివరాలు, ఫాలో అప్ చేసిన వివరాలు ఇందులో నమోదు చేస్తారని అన్నారు. జాతీయ అసంక్రామిక వ్యాధుల నివారణ కార్యక్రమంలో 12 రకాల ప్రోగ్రాంలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ఆర్.రాజమోళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కెవి.సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి.కిరణ్ కుమార్, ఎన్‌సిడి జిల్లా కోఆర్డినేటర్‌లు ఎ.మధుసూదన్, టి.రాజేశం, జిల్లా డేటా మేనేజర్ మహీందర్, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

# అక్టోబర్ నెలాఖరు వరకు యూరియా పంపిణీ పట్ల అప్రమత్తంగా ఉండాలి :కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



వ్యవసాయ అవసరాల కోసం రైతులకు యూరియా పంపిణీ అంశంలో అక్టోబర్ నెలాఖరు వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, పంపిణీ పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వ్యవసాయ అవసరాలకు యూరియా పంపిణీ సంబంధించి పిక్ డిమాండ్ సమయం ముగిసిందని, అధికారులు రిలాక్స్ కాకుండా అక్టోబర్ నెలాఖరు వరకు అప్రమత్తంగా ఉంటూ పెండిరగ్ డిమాండ్ కు రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మన జిల్లా నుంచి స్టాకు పక్క జిల్లాలకు అక్రమంగా తరలి పోకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సజావుగా జరిగే దిశగా వ్యవసాయ శాఖ తరపు నుంచి పటిష్ట కార్యాచరణ వ్యవసాయ విస్తరణ అధికారుల వారీగా సిద్ధం చేసి పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ , శ్రీనాథ్, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా కందుల

ఓదెల, ప్రభాతవార్త:



హైదరాబాదు లోని హిమాయత్ నగర్ లో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సమావేశం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించినారు రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ తో పాటు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీహరి గౌడ్,రాష్ట్ర జనరల్ సెక్రటరీ చర్లపల్లి సురేష్ గౌడ్ ,బిక్షపతి గౌడ్ లు పెద్దపల్లి జిల్లా అధ్యక్షునిగా ఓదెల మండలం కనగర్తి గ్రామంలోని కందుల పల్లెకు చెందిన కందుల సదాశివును నియమించి వారికి నియామక పత్రాన్ని అందజేశారు జిల్లా అధ్యక్షునిగా నియమితులైన సదాశివు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా, బీసీ హక్కుల కోసం, విద్యలో, ఉద్యోగాల్లో, చట్టసభల్లో ఇలా అన్ని రంగాల్లో న్యాయంగా బీసీలకు దక్కాల్సి నటువంటి హక్కుల కోసం నా శాయ శక్తులా పోరాడతానని బీసీల కోసం అనుకున్న లక్ష్యం చేరేంతవరకు వెనకడుగు వేసేది లేదని నాపై నమ్మకం ఉంచి నాకు బీసీ హక్కుల కొరకై నన్ను జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నటు వంటి నరేందర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీహరి గౌడ్, చర్లపల్లి సురేష్ గౌడ్, బిక్షపతి గౌడ్




# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

శంకరపట్నం, ప్రభాతవార్త:

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల విధులను పోలింగ్ అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో కృష్ణ ప్రసాద్ సూచించారు.



ఎన్నికల అధికారుల సూచనల మేరకు సోమవారం మండలంలోని రైతు వేదికలో ట్రైనర్ శ్రీనివాస్ ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల రోజు ప్రిసైడింగ్ అధికారులు నిర్వహించాల్సిన బాధ్యతల గురించి వివరించారు. ప్రధానంగా ఈవీఎంలు, వివి ప్లాట్లు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, శిక్షణలో ఎన్నికల పోలింగ్ కొత్త చట్టాల గురించి, నియమావళి, కొత్తగా వచ్చిన రూల్స్ గురించి వివిధ అంశాలపై ప్రిసైడింగ్ అధికారులకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేందర్ మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ సూపరిండెంట్ రాఘవేందర్ రెడ్డి ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉరేసుకుని రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ మృతి

వీణవంక, ప్రభాత వార్త:

అనారోగ్య సమస్యలతో వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఉరేసుకొని మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం... వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పంజాల శ్రీనివాస్ తండ్రి పంజాల మల్లయ్య హుజురాబాద్ ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేసి రిటైర్డ్ అయ్యాడని, నా తండ్రి గత 20 సంవత్సరాల నుండి షుగర్ సంబంధిత వ్యాధితో, పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. ఎన్ని చికిత్సలు చేయించిన తన ఆరోగ్యం కుదుటపడడం లేదని జీవితం పై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని చనిపోయాడని తెలిపారు. ఈ విషయం పై వీణవంక ఎస్ఐ కి ఫిర్యాదు చేసినట్లు శ్రీనివాస్ తెలిపారు.



# వరి పంటలను పరిశీలించిన ఏవో భాస్కర్.

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో వరి పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి బిరు భాస్కర్ ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వరి పంటలో అక్కడక్కడ కంకినల్లి సోకిందాన్ని తెలిపారు కంకి నల్లి నివారణకు స్పైరో మెసిఫిన్ (ఓబెరాన్ )అనే మందు లీటర్ నీటికి ఒక మిల్లి లీటర్ కలిపి పిచికారి చేయాలి అన్నారు పంట చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని తెలిపారు మరింత వ్యవసాయ సమాచారము కొరకు రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని కోరారు



హుజూరాబాద్ వార్త


# కాంగ్రెస్ పార్టీలో పెరిగిన ఎన్నికల జోష్..

## గ్రామాల నుండి తరలివస్తున్న బిఆర్ఎస్, బిజెపి నేతలు, కార్యకర్తలు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల సమయం రోజు రోజుకు దగ్గర పడుతుండడంతో అధికార కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న అధారణ చూసి, హుజురాబాద్ నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుండి గత నాలుగు రోజులుగా బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హుజురాబాద్‌లోని నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు నివసానికి పార్టీలో చేరడానికి బారులు తీరుతున్నారు. ఇప్పటికే జమ్మికుంట మండలంలోని నాగారం గ్రామం నుండి పలువురు నాయకులు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, సోమవారం ఇల్లందకుంట మండలంలోని గౌడసంఘం నాయకులు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు ఒడితల ప్రణవ్ బాబును, ఆయన ఇంటి వద్ద కలిసి, ఎల్లమ్మతల్లి దేవలయానికి ఎస్‌డిఎఫ్ నిధుల నుండి 10లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు గౌడ సంఘం నేతలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఇది ఇలా ఉండగా వీణవంక మండలం ఘన్ముక్కుల గ్రామం నుండి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, మహిళలు సైతం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో, పార్టీలో ఎన్నికల జోష్ పెరిగిపోయిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు

అకర్షితులైన బిఆర్ఎస్, బిజెపి నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం శుభ పరిణామం అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందేలా కృషి చేస్తానని ప్రణవ్ బాబు హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన నేతలు వీణవంక, ఇల్లందకుంట, జమ్మికుంట మండలాలలో మెజార్టీల స్థానాలు కాంగ్రెస్ పార్టీ అందిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో నేతలు కొమ్మిడి రాకేష్‌రెడ్డి, శ్రీపతి రెడ్డి, కొండాల్ రెడ్డి, మద్దెల ప్రశాంత్, విద్యాసాగర్, వెంకటచలం, సుజాత, శ్రీనివాస్, శంకర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# పత్తి కొనుగోళ్లు చేపట్టండి.. మిల్లర్లకు రాష్ట్ర ప్రభుత్వ అధేశం..

## సిసిఐ రంగ ప్రవేశం చేయాలి.. మంత్రి తుమ్మల

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎప్పటిలాగానే ఈ యేడు అతివృష్టి, అనావృష్టి వర్షాల వల్ల చాలా దిక్కుల కొత్త పత్తి వ్యవసాయ మార్కెట్‌లకు వస్తున్నదని, పత్తి కొనుగోళ్లు చేపట్టాలని తెలంగాణ

రాష్ట్రం మిల్లర్లకు సిసిఐ (కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా) సిఎండికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాయడం జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పత్తి కొనుగోళ్లు జరిగేవిధంగా చర్యలు తీసకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ప్రకటించారు. సిసిఐ, సిఎండి కాటన్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో సోమవారం హైద్రాబాద్‌లో సమావేశం జరుగగా, రైతులు ఎక్కడ నష్టపోకుండా రైతుల నుండి నేరుగా పత్తి కొనుగోళ్ల

ప్రారంబించాలని రాష్ట్ర ప్రభుత్వం సిసిఐకి జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలకు సూచించారు. కొద్ది రోజుల క్రితం సిసిఐ టెండర్లలో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు పాల్గొనగక పొవడంతో పలు సమస్యలు

ఉత్పన్నమయ్యాయని, ఈ సమస్య కేంద్రం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని మంత్రి అన్నారు. రైతుల ప్రయోజనాల దృష్ట్యా నిబంధనల పేరుతో ఎవరు విరుద్ధంగా ప్రవర్తించరాదని మంత్రి విజ్ఞప్తి చేసారు. అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి ఆశించిన స్థాయిలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకు రాలేదన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ వారం రోజుల్లో వ్యవసాయ మార్కెట్ యార్డులలో రైతుల నుండి నేరుగా పత్తి కొనుగోళ్లు చేయాలని ఆయన విజ్ఞప్తి చేసారు. గత సీజన్‌లో కొనసాగిన నిబంధనల విధానాలనే ఈ యేడు కొనసాగించాలని ప్రభుత్వం సిసిఐకి విజ్ఞప్తి చేసింది. పత్తి లింట్‌లో ఎల్1 స్లాట్ బుకింగ్ ఏరియా మ్యాపింగ్ లాంటి అంశాలపై అభ్యంతరాలు వచ్చిన, నిబంధనలకు సడలింపు ఇచ్చి, మిగతావన్ని యధాతథంగా అమలు చేస్తామని సిసిఐ అధికారులు ప్రభుత్వానికి హామీ ఇచ్చారు. ఈ నెల 26వ తేది నుండి కొనుగోలు చేస్తామని 122 కొనుగోలు కేంద్రాలకు ఇప్పటికే గుర్తించామని అధికారులు తెలిపారు. ఏదిఏమైన భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ చొరవతో కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా రైతుల నుండి నేరుగా కొనుగోలు చేస్తేనే రైతులకు గిట్టుబాటు ధర దక్కుతుందని లేనిపక్షంలో ప్రైవేట్ వ్యాపారులు, క్యాన్‌వాసింగ్ బ్రోకర్లు రైతుల అవసరాలను బలహీనతగా తీసుకుని తక్కువ ధరలకు కొనుగోలు చేసే ప్రమాదం పొంచి ఉందని పలు రైతు సంఘాలు ఇప్పటికే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసాయి. వ్యవసాయ మార్కెట్‌ల ద్వారానే సిసిఐ సెంటర్‌ల అధికారులు నేరుగా రైతుల నుండి కొనుగోలు చేయాలని దానికి విరుద్ధంగా జిన్నింగ్ మిల్లులోకి రైతుల పత్తిని తీసుకెళ్లక నిబంధనల విరుద్ధంగా తరుగు పేరిట, తేమ పేరిట తూకాల్లో వ్యత్యాసాలు రావడం, ధరల తగ్గించడం వల్ల రైతులు నష్టపోతున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకవర్గాలు వ్యవసాయ మార్కెట్‌లోనే రైతుల నుండి నేరుగా సిసిఐ అధికారులు, ప్రైవేట్ వ్యాపారులు పోటీపడి కొనుగోళ్లు చేసే విధంగా చర్యలు తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ కమిటీలకు ఆధేశాలు జారీ చేయాలని రైతు సంఘాలు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు విజ్ఞప్తి చేసారు.



# కమలాపూర్ లో బిజెపి జెండా ఎగరవేస్తాం

## -- ర్యాకం శ్రీనివాస్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ (బిజెపి) శక్తివంతంగా ముందుకు సాగుతోందని, మండలంలో బిజెపి జెండా ఎగురవేస్తామని మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నేతృత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హుజురాబాద్ పట్టణ అధ్యక్షుడు తూర్పాటి రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కమలాపూర్ మండలంలో బిజెపి ప్రభంజనం సృష్టించబోతోందని, జడ్పిటిసి, ఎంపిపి స్థానాలను కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గెలిచే సత్తా ఉన్న వారికి వర్గ బేధాలు లేకుండా పార్టీ టికెట్లు అందజేస్తుందని, కమలాపూర్ గడ్డపై బిజెపి జెండా రెపరెపలాడుతుందని తెలిపారు. బిజెపి బలంగా ఉందని, కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని అన్నారు. నరేంద్ర మోడీ చేస్తున్న మంచి పనులను గ్రామ గ్రామాన తెలియజేయాలని కోరారు. సంస్థాగతంగా పార్టీ అభ్యర్థులకు అందుబాటులో ఉంటుందని, వారి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వలిగే సాంబారావు, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండి కోటేశ్వర్, మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి భూపతి ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు భోగి బిక్షపతి, మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఎండి. రాజ్ మహమ్మద్, బీజెవైఎం మండల అధ్యక్షులు పుష్కూరి రాంబాబు, సముద్రాల మొగిలి, ఆకినపల్లి రవీందర్, వాసాల సత్తయ్య, తూర్పాటి భాస్కర్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు గౌడ సంఘం అధ్యక్షుడిగా కొండపాక రవి

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామ గౌడ సంఘం నూతన కమిటి సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటి అధ్యక్షుడిగా కొండపాక రవి, ఉపాధ్యక్షుడు బయగాని సురేందర్, ప్రధాన కార్యదర్శి పిల్లల శ్రీనివాస్, క్యాషియర్ గా నర్మేట శ్రీనివాస్, డైరెక్టర్ లుగా పిల్లల కరుణాకర్, జక్కు సదయ్య, బండి దేవేందర్, పిల్లల రాజు, నేరెళ్ల శ్రీనివాస్, పిల్లల రాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవి మాట్లాడుతూ... సంఘం అభివృద్ధికి పాటుపడతామని, గౌడ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు సహకరించిన కుల సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎన్నికల నిబంధనల ప్రకారం నడుచుకోవాలి

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి అధికారి ఎన్నికల సంఘం రూపొందించిన నియమ, నిబంధనల ప్రకారం నడుచుకోవాలని హుజురాబాద్ ఎన్నికల సహాయ అధికారి, ఎంపిడివో తూర్పాటి సునీత అన్నారు. సోమవారం పంచాయతీ రాజ్ ఎన్నికలలో భాగంగా హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల రైతు వేదికలో హుజురాబాద్ మండలంలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, ప్రెసిండింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రైనర్ ఆఫ్ ట్రైని టి. మాధవ రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎన్నికలలో విధులు నిర్వహించే వారు ఎవరైనా నిబంధనల ప్రకారమే పని చేయాలని అన్నారు. ఎన్నికల అధికారుల విధులు, బాధ్యతల గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బి. శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి కిరణ్, సూపరిండెంట్ వేణు గోపాల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎంఐఎంను ఆదరించి, ఆశీర్వదించండి

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



స్థానిక సంస్థల, మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎంను ఆదరించి, ఆశీర్వ దించాలని ఎంఐఎం కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్ చార్జి యాసర్ అర్ఫాత్ కోరారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను కలుపుకొని ఎంఐఎం పోటీ చేయబోతుందని తెలిపారు. ఆదివారం పెద్దపల్లిలోని మహమ్మద్ బేగ్ నివాసంలో జిల్లా స్థాయి పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యాసర్ అర్ఫాత్, జిహెచ్ఎంసి రియాసత్ నగర్ కార్పొరేటర్ మీర్జా సలీం బేగ్ మాట్లాడారు. జిల్లాలో దళిత, బిసి, ముస్లిం వార్డులు అభివృద్ధి జరగాలంటే, దళిత, ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎంఐఎం పార్టీ అభ్యర్థులను అత్యధికంగా పంచాయితీ, ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపల్ కౌన్సిల్‌కు గెలిపించి పంపిస్తేనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. పెద్దపల్లిలో దళిత, బిసి, ముస్లిం సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని, వీటి పరిష్కారం కోసం ఎంఐఎం పార్టీని ఆదరించి గెలిపిస్తే చొరవ తీసుకుంటుందన్నారు. ఈ సందర్భంగా మొగల్పురా ప్రాంతంలో ఎంఐఎం పార్టీ పట్టణ శాఖ కార్యాలయాన్ని కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, జిహెచ్ఎంసి మాజీ కార్పొరేటర్ సుబహాన్, ఎంఐఎం పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, అడ్వకేట్ నాయకులు ఉమేర్, కలీం, శోభి బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవా స్ఫూర్తిని చాటిన ట్రాఫిక్ పోలీస్

పెద్దపల్లి, (ప్రభాతవార్త):



ట్రాఫిక్ పోలీస్ అంటే కేవలం ట్రాఫిక్ నియంత్రించడమే కాకుండా సేవా చేస్తామని పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ సిరికొండ అనిల్ నిరూపించారు. పెద్దపల్లి!!మంథని వెళ్లే ప్రధాన రహదారి రైల్వే ఫ్లై ఓవర్ వద్ద ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పెద్ద గోయి ఏర్పడిరది. నిత్యం పోలీస్ డ్యూటీ చేసే అనిల్ వాహనదారుల ఇక్కట్లను చూసి తానే స్వయంగా పార తీసుకువచ్చి అందులో మట్టి పోసి గుంతను పూడ్చి వేశారు. గుంత పూడ్చిన అనిల్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## న్యూఇండియా పార్టీకి షోకాజ్ నోటీస్ జారీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):

న్యూ ఇండియా పార్టీకి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ప్రకారం 324, ప్రజా ప్రతినిధి చట్టం 1951, సెక్షన్ 29ఎ ప్రకారం రిజిస్టర్డ్ పార్టీ విధిగా నియామక ఆడిట్ అకౌంట్స్ సమర్పించాలని, అయితే న్యూఇండియా పార్టీ 202122, 202223, 202324 సంవత్సరాల ఆడిట్ అకౌంట్స్ వివరాలను సమర్పించకపోవడం వల్ల షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందన్నారు. ప్రతి పార్టీ వార్షిక ఆడిట్ అకౌంట్స్ రిపోర్ట్, ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాలను ప్రతియేటా సమర్పించడం తప్పనిసరి అని, సమర్పించకపోయిన పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా షోకాజ్ నోటీసును ఇచ్చామని, పార్టీ అధికారి లేదా ప్రతినిధి నిర్దిష్ట సమయం లోపు సమాధానం ఇవ్వాలని పేర్కొన్నారు. తమ సమాధానం ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని, స్పందించకపోతే గుర్తింపు రద్దు చేసే అవకాశముందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు వివరణ ఇవ్వకుండా వున్న ప్రకటనలను దృష్టిలో పెట్టుకుని న్యూఇండియా పార్టీకి ఈ షోకాజ్ నోటీసు జారీ చేయబడిరదన్నారు. పార్టీ గుర్తింపునకు సంబంధించిన వివరణకు తదుపరి దశల్లో తగిన చర్యలు తీసుకోబడతాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## 8న టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో ఉద్యోగాలు కల్పించుటకు అక్టోబర్ 8న బుధవారం రోజున ఎంపీడీవో ఆవరణలోని టాస్క్ కేంద్రం వద్ద జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెలి పెర్ఫార్మెన్స్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్‌లో కస్టమర్ సర్వీస్ అసోసియేట్ కాంటెంట్ మోడరేటర్, అనలిస్ట్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు ఏదైనా డిగ్రీ, బీటెక్ లేదా పిజి ఉత్తీర్ణత సాధించి ఉండాలని, స్త్రీ పురుషులు దరఖాస్తు తీసుకువచ్చని, అభ్యర్థుల వయస్సు 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అక్టోబర్ 8న సంబంధిత సర్టిఫికేట్స్ జిరాక్స్‌లతో పాటు రేస్ యుమ్ తీసుకొని పాత ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో గల టాస్క్ సెంటర్ నందు నిర్వహించే జాబ్ మేళాలో హాజరు కావాలని మరిన్ని వివరాలకు 9059506807 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో తెలిపారు.

## శ్రీ ఆదివరాహ స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి చంద్రయ్య

యైటింక్లయిన్‌కాలనీ, (ప్రభాతవార్త):





శ్రీ ఆదివరాహ స్వామి ప్రభుత్వ ఉపాధ్యాయుల సహకార సంఘం అధ్యక్షులుగా మిట్టపల్లి చంద్రయ్య, ఉపాధ్యక్షులు గొర్రెపాటి ధనలక్ష్మి ఎన్నికయ్యారు. శాంతినికేతన్ పాఠశాలలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎన్నిక జరిగింది. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా ఆవిడపు రవి, కోశాధికారిగా చొప్పరి తిరుపతి, డైరెక్టర్లుగా కుంట వెంకటేశం, పడాల సతీష్, తిప్పర్తి రజిత, ఆకుల శ్రీనివాస్, డాక్టర్ భోజనపల్లి లక్ష్మణ్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ సొసైటీ సభ్యులలో సేవాభావం, పొదుపు అలవాటును పెంపొందించడానికి, సభ్యులు ఒకరికొకరు సహకారం అందించుకోవడానికి, ఎవరైనా ఒక సభ్యునికి ఏదైనా ఆపద సంభవించినట్లయితే వారి కుటుంబానికి ఆర్థిక, నైతిక మద్దతు తెలపడానికి ఈ సంఘం ఏర్పాటు చేయబడిరదని తెలిపారు. ఈ సమావేశంలో సుమారు 40 మంది సభ్యులున్నారు.

## సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి యూనియన్



గోదావరిఖని, (ప్రభాతవార్త):

సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి అని యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ అన్నారు. యూనియన్ బలోపేతానికి మెంబర్ షిప్‌ను అధిక సంఖ్యలో చేయాలని కార్మికులను కోరారు. సోమవారం సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జిడికె 1వ ఇంక్లయిన్‌లో ఎఐటియుసి యూనియన్ మెంబర్ షిప్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణిలో ఎఐటియుసి కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం గత ఎనిమిది దశాబ్దాలుగా అనేక మంది యూనియన్ నాయకులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా అనేక పోరాటాలు చేసి కార్మికులకు హక్కులు సాధించి పెట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి అధికారిక పదవులు లేకున్నా, ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల అండతో పోరాటాలు, సమ్మెలు చేసి హక్కులు సాధించిన చరిత్ర ఎఐటియుసికి ఉందని ఆయన తెలిపారు. సింగరేణిలో ఎఐటియుసి గుర్తింపు సంఘంగా ఏడవ సారి గెలిచిన తరువాత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం యాజమాన్యంతో నిరంతరం చర్చలు జరిపి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ఎనిమిది దశాబ్దాలుగా కార్మిక వర్గం ఇచ్చిన సభ్యత్వంతో యూనియన్‌ను బలోపేతం చేయడం జరుగుతుందని, కార్మిక వర్గం ఎఐటియుసికి అధిక సంఖ్యలో మెంబర్ షిప్ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ మానాల శ్రీనివాస్, నాయకులు కలవేని రాజేష్, కొరిమి శ్రావణ్ కుమార్, సమ్మయ్య, నగేష్, వెంకటేష్, ఎర్రగొల్ల చేరాలు, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఒకరికి 2 రోజుల జైలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త):




రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 11 మంది పట్టుబడినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.రాజేశ్వర రావు తెలిపారు. సోమవారం వీరిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ వెంకటేష్ దుర్వ ముందు హాజరు పరిచారనిట్లు తెలిపారు. ఇందులో 10 మందికి మొత్తం రూ.20వేల జరిమానా విధించారు. ఆటో డ్రైవర్‌గా పని చేస్తూ 2వ సారి పట్టుబడిన వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించగా, కరీంనగర్ జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# పెద్దపల్లి వార్త



## న్యాయవాదిపై దాడిని నిరసిస్తూఖనిలో న్యాయవాదుల ధర్నా



గోదావరిఖని, (ప్రభాతవార్త):

గోదావరిఖనికి చెందిన న్యాయవాది గుళ్ళ రమేష్‌పై కొంత మంది దాడి చేయటాన్ని నిరసిస్తూ సోమవారం గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కోర్టు నుంచి ఖని ప్రధాన చౌరస్తా వరకు నినాదాలతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ నిత్యం న్యాయం కోసం పరితపించే న్యాయవాదులపై పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో బీరు సీసాలతో దాడి చేయడం దారుణమన్నారు. రోజు రోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, దాడులకు పాల్పడ్డ నిందితులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తోటం సతీష్, సంయుక్త కార్యదర్శి ముచకుర్తి కుమార్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శి ఎరుకల ప్రదీప్ కుమార్, ఉపాధ్యక్షులు దేశెట్టి అంజయ్య, సీనియర్ కార్యవర్గ సభ్యులు పంగ శంకర్, కార్యవర్గ సభ్యులు పులిపాక రాజ్ కుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు బల్మూరి అమరేందర్ రావు, మేడ చక్రపాణి, చందాల శైలజ, పెట్టం శ్రీనివాస్, గోశిక ప్రకాష్, కోసన శ్రీనివాస్, వేల్పుల అరుణ్ కుమార్ యాదవ్, అవినాష్, వెంకటేష్, సుజాత, రేష్మ, తిలక్ తదితరులున్నారు.

## పల్లెల్లో ఎన్నికల సందడి

కాల్వ శ్రీరాంపూర్ (ప్రభాతవార్త

మండలంలోని ఆయా గ్రామాలలో ఎన్నికల సందడి మొదలైంది ఈనెల 8న కోర్టులో ఎలా వస్తుందని ఆశావాహులు ఎదురుచూస్తున్నారు సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి కి వేసే నాయకులు అప్పుడే ఎన్నికలకు తయారవుతున్నారు వారి వారికి ఉన్న పరిచయాలు పలుకుబడి చూపిస్తూ గ్రామాలలోని ప్రజలతో మమేకమై చిన్న పెద్ద తారతమ్యం లేకుండా మాట్లాడుతున్నారు గ్రామాలలో ఉన్న ముఖ్య కూడలిలో అందరితో మాట్లాడుతూ రాత్రి వేళల్లో విందులు వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు ఓట్ల కోసం ఆశావాకులు నానా తంటాలు పడుతూ ఓటరు నాడీ గెలుచుకొని వారితో మాట్లాడుతూ రాజకీయ చతురుతతో నానా హాయ్ రానా చేస్తున్నారు గ్రామాలలోని మహిళలను మచ్చిక చేసుకుని వారి ఓట్ల అడుగుతున్నారు రిజర్వేషన్లు ఇంకా కొలికి రాకముందే ఆశావాహులు ఇంత చేస్తున్నారంటే రిజర్వేషన్లు పోటీ చేసే వారికి అనుకూలంగా వస్తే ఇంకా ఎంత రసవత్తారంగా ఉంటుందో ఎదురు చూడాలి మరి

## వృత్తి శిక్షణా తరగతులకు దరఖాస్తు ఆహ్వానం

గోదావరిఖని, (ప్రభాతవార్త):

సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న వృత్తి శిక్షణ తరగతులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్న యాజమాన్యం ఒక ప్రకటనలో పేర్కొంది. వివిధ వృత్తి శిక్షణ తరగతుల్లో శిక్షణ పొందుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆర్జీ 1లోని అన్ని గనుల సంక్షేమాధికారి కార్యాలయాలు, వివిధ డిపార్ట్‌మెంట్స్, జిఎం ఆఫీస్, సింగరేణి సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తు ఫారాల కోసం సంప్రదించాలన్నారు. పూరించిన దరఖాస్తు ఫారాలతో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్, సర్టిఫికెట్స్ జిరాక్స్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 15లోగా ఆర్జీ 1 సింగరేణి సేవా సమితి కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని సూచించారు.

# స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు వేడి మొదలైంది. ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతుండటంతో అన్ని పార్టీలు తమ తమ కార్య చరణను రూపొందించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. ఈ నెల 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలవు తుండగా అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలలో ఇప్పటికే కాంగ్రెస్, బిజెపి, సిపిఎం, బీఆర్ఎస్ పార్టీలు ఆయా పార్టీల చెందిన ముఖ్య నాయకులు పార్టీల సమావేశాలను ఏర్పాటు చేసి ఆశావహుల పేర్లను సేకరిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి మండల కేంద్రంలోని ఫేమస్ ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమావేశంలో ముఖ్య నాయకులకు, కార్యకర్తలకు దశా దిశా నిర్దేశించారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయ కేతనం ఎగురవేస్తుందని అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని అన్నారు. రానున్న మూడు సంవత్సరాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించి కెసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. గతంలో జరిగిన తప్పిదాలను సరి చేసుకుంటూ రానున్న స్థానిక ఎన్నికల్లో అందరూ సమన్వయంతో పనిచేసి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు బొక్క జైపాల్ రెడ్డి, నాయకులు చెంగల వెంకట కిషన్ రావు, గాదె నరేందర్ రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్, కొంతం లింగయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు చింతల సుదర్శన్ రెడ్డి, పిట్టల అశోక్, గాదె కవిత, గోలి సంతోష్ రెడ్డి ఆల్వ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముందస్తు అరెస్టులు అప్రజాసామిక చర్య

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**

**భువనగిరి రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :** త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని హెచ్ఎండిఏ కార్యాలయం ముందు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా సోమవారం రైతు నాయకులను ముందస్తు అరెస్టు చేయడం అ ప్రజాసామిక చర్యఅని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శులు దాసరి పాండు అన్నారు. ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుల భూసమస్యలు పరిష్కారం చేస్తామని, రాష్ట్రంలో ప్రజా పరిపాలన ఉంటుందని ప్రతి సమస్య పైన ప్రజా దర్బార్ నిర్వహించి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు దాటినప్పటికీ త్రిబుల్ ఆర్ భూ నిర్వాసితులు అనేకమార్లు మార్కెట్ వాల్యుయేషన్ ప్రకారంగా రేటు ఇవ్వాలని, అలాట్మెంట్ మార్చాలని ఆందోళనలు పోరాటాలు చేసి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ పట్టించుకోలేదని అన్నారు. త్రిబుల్ ఆర్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులు పేద,మధ్యతరగతి రైతులు అని మార్కెట్ రేటు ఇవ్వకపోవడంతో ఉన్న ఒకటి రెండు ఎకరాల భూమి త్రిబుల్ ఆర్ రోడ్డులో పోవడం వల్ల రైతులు జీవన ఉపాధి కోల్పోతున్నారని ఇప్పటికే ప్రాజెక్టుల లో రోడ్ల వెడల్పులలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నేటికీ డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే భూనిర్వాసితుల సమస్యను పరిష్కరించాలని కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేసే సిపిఎం అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్లుగా గెలిపించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఓవల్దాస్ సతీష్ అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో పాల్గొని చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పాలక ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాటాలు చేస్తూనే, మండల సమగ్రాభివృద్ధి కోసం గ్రామాలలో నెలకొని ఉన్న స్థానిక సమస్యల పరిష్కార కోసం పోరాడుతున్న సిపిఎం అభ్యర్థులను జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ ఉమర్, సీనియర్ నాయకులు ఎరుకలి బిక్షపతి, నాయకులు బాలబోయిన జంగయ్య, బండారు శ్రావణ్, మేకల బాబు, మాదారం శివకుమార్, మద్దూరి ఐలయ్య, జక్కి మల్లేశం పాల్గొన్నారు.

# కుల నిర్మూలన, సమానత్వంపై కెవిపిఎస్ పోరాటం

**భువనగిరి రూరల్ అక్టోబర్ 06 ప్రభాతవార్త :**

కులవివక్ష వ్యతిరేక పోరాటసంఘం 28 వ ఆవిర్భావ వారోత్సవాల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 28వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నంపట్ల కృష్ణ మాట్లాడుతూ 1998 అక్టోబర్ 2న ఏర్పడిన నాటి నుండి దేశంలో, రాష్ట్రవ్యాప్తంగా దళితులపై జరుగుతున్న కుల వివక్ష, దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, సాంఘిక బహిష్కరణలు, కుల దురంకార హత్యలు, విద్యా వైద్యం ఉపాధి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడుపుతూ, సబ్ ప్లాన్ చట్టాన్ని సాధించడంలో ప్రముఖ పాత్ర పోషించింద 63 రకాల వివక్షతలను గుర్తించి జస్టిస్ పున్నయ్య కమిషన్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది ఈ సంఘం ఆధ్వర్యంలో 17 రకాల హక్కుల కొరకు జీవోలను తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషించింది అని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంలో దళితులకు ద్రోహం చేసే అనేక చర్యలకు పాల్పడుతుందని, రాజ్యాంగ రద్దుకు రిజర్వేషన్లు తొలగించడానికి ప్రభుత్వ రంగాలను ప్రైవేటుపరం చేస్తూ, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేయడం జరిగిందని భవిష్యత్తులో సంఘం ఆధ్వర్యంలో సామాజిక ఉద్యమాలు సమరశీల పోరాటాలు నడుపుతూ, దళితుల సమగ్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లాపురం వెంకటేష్, పల్లెర్ల అంజయ్య, వనం రాజు, ఎండి సలీం, బందెల ఎల్లయ్య పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్


**గంగాధర,ప్రభాత వార్త :**



గంగాధర మండలం తాహసిల్దార్ కార్యాలయంన్ని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్,రెవెన్యూ ఆర్డీవో తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల పరిధి లోని రెవెన్యూ సదస్సులు భూభారతి కార్యక్రమంకు వచ్చిన దరఖాస్తులను విచారణ పురోగతి పెండింగ్ తదితర అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించి వీలైనంత త్వరగా దరఖాస్తుల పరిశీలన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. సాదా బైనమా ప్రభుత్వ భూమి గురించి వచ్చిన దరఖాస్తుల విచారణ వేగవంతం చేయాలని ఆదేశించారు. రిపోర్టు నివేదికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే మహేశ్వర్,తాహసిల్దార్ అంబాటి రజిత,నాయబ్ తహసీల్దార్ కళావతి, ఆర్ ఐ లు,జి పి ఓ లు, సిబ్బంది పాల్గొన్నారు

## పదవ వార్డులో దోమల మందు పిచికారి

**చొప్పదండి ప్రభాతవార్త,**



చొప్పదండి పట్టణంలోని పదో వార్డులో దోమల మందును మున్సిపాలిటీ సిబ్బంది పిచికారి చేశారు పదో వార్డులో దోమల బెడద ఎక్కువగా ఉండడంతో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సోషల్ మీడియా టౌన్ కోఆర్డినేటర్ సంబోజి సునీల్ మున్సిపల్ అధికారులకు తెలపడంతో అధికారులు స్పందించి దోమల నివారణ కోసం మందును పిచికారి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్వైజర్ సంబోజి మల్లికార్జున్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యేని కలిసిన కాసుల ఆంజనేయులు గౌడ్



**బీబీనగర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:** భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాస గృహంలో సోమవారం బీబీనగర్ పట్టణ కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బీబీనగర్ సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి తనకు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్, పంజాల గణేష్, పంజాల లాలయ్య, పాలకూర వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ప్రమాదకరమైన విద్యుత్ తీగలు తొలగించండి.



ప్రభాతవార్త కోనరావుపే

ప్రమాదకరమైన విద్యుత్ తీగలు తొలగించాలని కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన కూస బాల్ రెడ్డి అనే రైతు తన ఇంటి పై నుండి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి తొలగించమని విద్యుత్ అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని వెంటనే విద్యుత్ తీగలు తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని రైతు కోరారు

## అదృశ్యమైన వ్యక్తి హత్యకు గురైనట్లు అనుమానం?

కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:

అదృశ్యమైన వ్యక్తి హత్యకు గురైనట్లు అ నుమానాలు వ్యక్తమవుతున్నాయి? అందుకు సంబంధించిన వివరాలు బ ా ది . త ˊ



కుటుంబీకులు, స్థానికులు, విశ్వస నీయ వర్గాల ద్వారా ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (38)గత నెల 15న ఉదయం 9 గంటలకు కామేపల్లిలోని బావ కొండా యాదగిరి ఇంటి నుండి బయలుదేరి ఖమ్మం వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు. అదృశ్య మైన వెంకటేశ్వర్లు హైదరాబాదులో ఒక అపార్ట్మెంట్ అద్దెకు తీసుకొని విద్యార్థుల హాస్టల్ కు లీజుకిచ్చినట్టు సమాచారం. అప్పుడప్పుడు స్వగ్రామమైన కెప్టెన్ బంజరకు వచ్చినప్పుడు కామేపల్లి లో ఉండే చిన్న బావ కొండ యాదగిరి ఇంటికి వచ్చిపోతుండేవాడు. అందులో భాగంగానే గత నెల 13న వచ్చి బంధువుల ఇంటిలో ఫంక్షన్‌కు హాజరై 15న బయలుదేరి వెళ్లాడు. బయలుదేరిన అతను కామేపల్లికి గాని, కొత్తగూడెం గాని, హైదరాబాద్ గాని వెళ్ళలేదు. అదృశ్యమైన వెంకటేశ్వర్లు ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది. దీంతో అనుమానం వచ్చిన అతని భర్త అదృశ్యంపై పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అదేవిధంగా కామేపల్లిలోని అతని చిన్న బావ కొండ యాదగిరి కూడా కామేపల్లి పోలీస్ స్టేషన్లో గత నెల 22న ఫిర్యాదు చేయగా పోలీసులు ఇక్కడ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా అదృశ్యమైన వెంక టేశ్వర్లు హత్యకు గురై ఉంటాడని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు కూడా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును చేదిం చేందుకు పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. అతని మృతదేహా న్ని గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలుస్తుంది. ఖమ్మం సాగర్ కాల్వ వద్ద గుర్తు తెలియని మృతదేహం అవశేషాలు ఉన్నట్లు తెలుస్తుండటంతో ఆ కోణంలో కూడా పోలీసులు తమ దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కేసు పూర్వపరాలు పూర్తిస్థాయిలో తెలియాల్సింది. కాగా పోలీస్ అధికారులు ఈ కేసును అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న పోలీసులు

బూర్గంపహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులను బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మెగా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గం పహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర పంచాయతీ పరిధిలోని జింకల గూడెం గ్రామం వద్ద సోమవారం తెల్లవారుజామున లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులను అదనపు ఎస్సై నాగ బిక్షం పట్టుకున్నారు. పట్టుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నారని తెలిపారు.

## సనుగుల ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు కేంద్రం



చందుర్తి అక్టోబర్ 6 ప్రభాతవార్త

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల లో సోమవారం ఆదార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేశారు, విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డ్ నమోదు, తప్పుల సవరణ, అప్డేట్ చేయడం మొదలైన వాటిని చేపట్టారు. ఈ అవకాశాన్ని చుట్టుపక్కల పాఠశాలకు సంబందించిన విద్యార్థులు తమ ఆధార్ కార్డుని సవరణ, అప్డేట్, కొత్త కార్డ్స్ కోసం నమోదు చేసుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్యూరి ముఖేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డాక్టర్ మనోహర్ ఆసుపత్రిలో ఉచిత ఫైబ్రోసిస్ స్కాన్ శిబిరం

వేములవాడ టౌన్ ప్రభాతవార్త



వేములవాడలోని పట్టణంలో గల మనోహర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం 10గంటల నుండి నిర్వహించబడనున్న ఫైబ్రోసిస్ స్కాన్ అనేది ఒక సాధారణ నొప్పిలేని సూదులు అవసరంలేని పరీక్ష. ఈపరీక్ష ద్వారా కాలేయం ఆరోగ్య పరిస్థితిని ఖచ్చితంగా అంచనా వేయవచ్చు. ముఖ్యంగా కొవ్వు కాలేయ వ్యాధి సిర్రోసిస్ మద్యపానంవల్ల వచ్చే కాలేయసమస్యలు ఊబకాయం క్రానిక్ హెపటైటిస్ బి !! సి, ఇతర కాలేయ సమస్యలను గుర్తించడానికి ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. ఈ పరీక్షను ముఖ్యంగా మధుమేహం ఉన్నవారు మద్యపానం అలవాటు ఉన్నవారు ఫ్యాటీ లివర్ సమస్యతో బాధపడు తున్నవారు ఊబకాయం కలిగినవారు తప్పక చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ శిబిరాన్ని డా॥ కె. మనోహర్, ఎంబీబీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించ నున్నారు. వివరాల కోసం సంప్రదించవలసిన నంబర్లు 9000521404 9000584510 కాలేయాన్ని కాపాడు కోవడానికి ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించు కోవాలని సూచిస్తున్నారు

## కోనరావుపేట నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు

ప్రభాతవార్త కోనరావుపేట





కోనరావుపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రొక్కం దేవారెడ్డి, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు కోనరావుపేట మండల కేంద్రంలో సోమవారం కోనరావుపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరిగాయి.. ప్రధాన కార్యదర్శిగా జొన్నల రాజేందర్ గౌరవ అధ్యక్షులుగా మల్యాల ప్రసాద్ , ఉపాధ్యక్షులుగా కస్తూరి తిరుపతిరెడ్డి, దుంపటి నాగరాజు, గొర్రె సుధాకర్, ఎల్లే శ్రీనివాస్, ముఖ్య సలహాదారు దప్పుల కరుణాకర్, కోశాధికారిగా తాళ్లపల్లి దిలీప్, సంయుక్త కార్యదర్శి దండు దేవేందర్, గండి నరేష్, కార్యవర్గసభ్యులు తడుక శ్రీనివాస్, దప్పుల నరేష్, ఎర్రవెల్లి నరేష్, మందల సంజీవ్, సానర్ల గంగాధర్, , తాళ్లపల్లి శ్రీకాంత్, సాసాల సురేష్, మిర్యాల కిషన్ ఎర్రవెల్లి నరేష్ లు ఎన్నికయ్యారు కాగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు దేవరెడ్డి మాట్లాడుతూ ముందుగా ప్రెస్ క్లబ్ సభ్యులకు ధన్యవాదములు తెలుపుతున్నానని అన్నారు. అదేవిధంగా మండలంలో అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు మాకు సహకారం చేయాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్యల వారధిగా పని చేస్తున్న హార్భులైన విలేఖర్లకు ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని అయన కోరారు.

# వేములవాడ వార్త

## రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

### - స్వామివారిని దర్శించుకున్న 40వేల మంది భక్తులు



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దరేశ్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్యకల్యాణాలు, సత్యనారాయణ వ్రతాలలో పాల్గొన్నారు. దాదాపు 40వేలపై చిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## రాజన్నను దర్శించుకున్న అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి సౌందరయ్య




వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం అంతర్జాతీయ హాకీ ప్లేయర్ నిజామాబాద్ జిల్లాకు చెందిన యేండాల సౌందరయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాకీ క్రీడాకారిణి సౌందర్య మాట్లాడుతూ 10 సంవత్సరాల తర్వాత గర్భగుడిలో స్వామివారిని దర్శించుకొని పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇండియన్ రైల్వేలో ఉద్యోగం చేస్తున్నట్లు తెలిపారు. దర్శనం చాలా బాగా జరిగిందని, స్వామివారిని దర్శన భాగ్యం కల్పించిన ఆలయ అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అదృశ్యమైన వ్యక్తి అస్తిపంజరం లభ్యం ?

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండల పరిదిలోని ములకపాడు గ్రామానికి చెందిన సిద్ది రవికుమార్ (30) ఆగష్టు 26వ తేదీ రాత్రి నుంచి అదృశ్యమయ్యాడు. అతని ఆచూకీ కోసం బందువులు, కుటుంబసభ్యులు, స్థానికులు వెతగగా ఎక్కడ అతని ఆచూకీ తెలియకపోవడంతో చివరకు ఆగష్టు 31వ తేదీన కుటుంబసభ్యులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా .. ములకపాడు గ్రామశివారులోని మామిడి చెట్ల వద్ద ఒక వ్యక్తి అస్థిపంజరం బయటపడింది.

# స్వగ్రామంలో పల్లవికి ఘన సన్మానం



..ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :
ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తాళ్ళూరి పల్లవిని తన స్వగ్రామం ఆరెంపులలో గ్రామస్తులు ఘన సన్మానం చేశారు.గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ బండి జగదీష్ ఆధ్వర్యంలో పల్లవికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లవికి శాలువాలతో సన్మానించారు.పల్లవి తల్లిదండ్రులు రవి,అజితలను కూడా సన్మానించారు.ఈ సందర్భంగా బండి జగదీష్మా ట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రామింగ్లో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకోవడం అభినందనీయం అన్నారు. పల్లవిని ఆదర్శంగా తీసుకుని నేటి యువతి, యువకులు గ్రామానికి,తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బండి రవికుమార్,మల్లిఖార్జున్, రాధాకృష్ణ,దావూద్, మహేష్ రెడ్డి,విజయ్ రెడ్డి,సురేష్,వెంకటి,అప్పారావు,రమణ,భాస్కర్,యాకయ్య,ఖాసీం,ప్రకాష్ రావు,అప్పిరెడ్డి,నారాయరెడ్డి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే కోతుల సమస్య పరిష్కరిస్తా- షేక్ మెహరాజ్

తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త
తల్లాడ పంచాయితీలో తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే కోతుల సమస్య పరిష్కరిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవాలనుకుంటున్న షేక్ మెహరాజ్ తెలిపారు. తల్లాడ పంచాయితీలో ప్రధానంగా కోతుల సమస్య ప్రజలను పట్టి పీడిస్తుందని, ప్రజల భాగస్వామ్యంతో పంచాయితీ నిధులు వెచ్చించి, తల్లాడలో కోతులు నిర్మూలనకు కృషి చేస్తానని వెల్లడించారు. క్రైస్తవ సోదరులకు స్మశాన వాటికలకు ప్రహరి లేదని, అలాగే ముస్లిం సోదరుల ఖబర్స్థాన్ అసంపూర్తిగా ఉందని, అలాగే పంచాయితీ కార్మికులు వర్షాకాలంలో తడుస్తూ విధుల్లో పాల్గొంటున్నారని, వారి సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ పాలసీలతో పాటు రెయిన్ కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని, తనకున్న పరిచయాల ద్వారా పంచాయితీ అభివృద్ధికి కృషిచేస్తానని, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

# ఉత్తేజకరమైన విషయాలు విద్యార్థులకు వివరించాలి



తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ఉన్నత స్థానాలకు ఎదగడం జరిగిందని కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ఖమ్మం ఫార్మసీ కాలేజ్ ఆఫ్ చైర్మన్ పొట్ల యేసయ్య చౌదరి, ప్రవాస భారతీయుడు ఎన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వట్టి కొండ రూన్సీ అధ్యక్షతన జరిగిన ఇంటర్నేషనల్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉత్తేజకరమైన విషయాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పి, ప్రతాభవంతులను చేయాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



మంథని రూరల్ ప్రభాతవార్త:
మాట ఇస్తే అభివృద్ధికి కట్టుబడి ఉండే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని దళిత సంఘం నాయకులు కొనియాడారు. సోమవారం అంబేద్కర్ భవనం కోసం ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయించడంతో మంథని పట్టణం ప్రధాన చౌరస్తాలో దళిత సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీ రాభిషేకం నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సింగారపు కిష్టయ్య, సీనియర్ నాయకులు నూకల బానయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్

మంథని రూరల్ ప్రభాతవార్త:



ప్రజల ఆరోగ్య రక్షణ ఆయుష్మాన్ ఆరోగ్య మందు సేవలు ఎంతో ఉపయోగపడతాయని డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వాణిశ్రీ అన్నారు. సోమవారం గద్దలపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో సిరిపురం గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవలో క్వాలిటీ ఏ విధంగా ఉంది రికార్డు నిర్వహణ ఏ విధంగా ఉంది ఇన్ఫెక్షన్ కంట్రోల్ యాక్టివిటీస్ మందుల యొక్క లభ్యత ఇవన్నీటిని తూచా తప్పకుండా పరిశీలించడం జరిగింది.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై ఏసిపి విచారణ



ముత్తారం, ప్రభాతవార్త:
ముత్తారం మండలం దర్యాపూర్ గ్రామంలో సోమవారం గోదావరిఖని ఎసిపి మడత రమేష్ ఎస్సీ, ఎస్టీ కేసుపై విచారణ చేపట్టారు. దసరా, సద్దుల బతుకమ్మ పండగ రోజు దర్యాపూర్ గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు అదే గ్రామానికి చెందిన దళితులను దుర్భాషలాడుతూ కించ పరిచినట్లు మాట్లాడారని, రాజశేకర్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎసిపి మడత రమేష్ విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట ముత్తారం ఎస్ఐ రవికుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి భార్గవ్‌ను సన్మానించిన మాజీ జట్పీటిసి

తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త
గ్రూప్ 2 ద్వారా డిప్యూటి తహశీల్దార్ ఉద్యోగం సాధించిన వడ్డే సాయి భార్గవ్‌ను మాజీ జట్పీటిసి దిరిశాల ప్రమీలా దాసురావు సన్మానించారు. ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో డిప్యూటీ తహశీల్దార్ పోస్టు సాధించి, కలకొడిమ ప్రతిష్టను పెంచడం అభినందనీయం అని కొనియాడారు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన వడ్డే రమేష్ బాబు, రజని దంపతుల కుమారుడు అయిన భార్గవ్ కు ఉద్యోగం రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.




# ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీల లైన్ జడ్జిగా నాగ నరేంద్ర

మంథని ప్రభాతవార్త:



అసోం రాష్ట్రం గౌహతిలో ఈ నెల 6వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరగనున్న ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ క్రీడా పోటీలకు తెలంగాణ రాష్ట్రం పెద్దపెల్లి జిల్లా మంథని పట్టణానికి చెందిన అచ్చి నాగ నరేంద్ర న్యాయనిర్ణేతగా (లైన్ జడ్జ్ గా) ఎంపికయ్యారు.ఈ మేరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (న్యూ ఢిల్లీ) నుంచి అధికారిక ఉత్తర్వులు అందినట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో అంపైర్ గా సేవలందించిన ఆయనకు ఇది ప్రపంచ స్థాయి పోటీల్లో తొలి నియామకం కావడంవిశేషం.ప్రపంచ స్థాయి టోర్నమెంట్‌లో భారతదేశాన్ని ప్రాతినిధ్యం వహించే అవకాశం రావడం ఎంతో గర్వకారణమని నాగ నరేంద్ర తెలిపారు. తాను ఈ గుర్తింపును మరింత బాధ్యతగా తీసుకుని, క్రీడా రంగంలో ఉన్నతస్థాయికి చేరుకోవడమే లక్ష్యమని చెప్పారు.

# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతోనే దళితుల అభివృద్ధి సాధ్యం

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో దళితుల అభివృద్ధి సాధ్యమని తెలంగాణ నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సెగ్గెం రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథనిలో అంబేద్కర్ భవన నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు కోటి రూపాయలు మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు హయాంలోనే అన్ని వర్గాల వారి అభివృద్ధి సాధ్యమని, దళితుల అభ్యున్నతికి నిరంతరం పోరాటం చేసే ఏకైక వ్యక్తి మంత్రి శ్రీధర్ బాబు అని హర్షం వ్యక్తం చేశారు.

# హాస్పటల్ కార్మికుల చర్చలు సఫలం



మంథని రూరల్ ప్రభాతవార్త:
మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పిఏ ఆకుల చంద్రశేఖర్, పెద్దపల్లి డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, మంథని ప్రభుత్వ హాస్పటల్ సూపరిటెంట్ డాక్టర్ రాజశేఖర్, కాంట్రాక్టర్ అఖిల్ తో పాటు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ లు హాస్పిటల్ కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు. హాస్పిటల్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని అక్టోబర్ 1 తారీఖున మంత్రి కార్యాలయంలో సిఐటియు ఆధ్వర్యంలో హాస్పటల్ కార్మికులు నిరసన తెలియజేశారు. కాగా అదేరోజు వెంటనే మంత్రి స్పందించి సాయంత్రంలోగా నాలుగు నెలల జీతాలను కార్మికులకు అకౌంట్లో జమ చేయడం జరిగింది. ఇంకా కార్మికుల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేయడంతో సోమవారం ఈ చర్చలు జరపడం జరిగింది .రెండు నెలల బకాయి వేతనాలు ప్రభుత్వం నుండి రాగానే అకౌంట్లో జమ చేస్తామని నెల నెల వేతనాలు అందిస్తామని ప్రతి కార్మికుడికి పిఎఫ్ సక్రమంగా అమలు చేస్తామని ఈ ఎస్ఐ సౌకర్యాలు కార్మికుల సెలవులు ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది .ఈ చర్చలలో హాస్పటల్ కార్మికులు శ్రావణ్, భరత్, అనిల్, శ్రీకాంత్, పూర్ణిమ, రమదేవి ,లక్ష్మి, రజిత, కార్మికుల పాల్గొన్నారు.

# ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్

కొణిజర్ల అక్టోబర్ 06 ప్రభాత వార్త :
స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల నియమావళిననుసరించి పటిష్టమైన ఏర్పాట్లు,బందోబస్తు నిర్వహించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిధిలో తనికెళ్ళ గ్రామ పరిధిలో గల గ్రేస్ జూనియర్ కళాశాల నందు ఎంపీటీసీ,జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, తదితర ఏర్పాట్లను స్థానిక జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో భాగంగా.. ఎన్నికల నిబంధనలను అనుసరించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, అందులో భాగంగా తొలత నిర్వాహించే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాల్ వద్ద చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు , రిసెప్షన్ కౌంటర్స్ ఏర్పాట్లు , కౌంటింగ్ హాల్ లోపల జాలీతో బర్కెటింగ్స్, రిసెప్షన్ కౌంటర్ కు వచ్చిన ఎలక్షన్ సిబ్బందికి , మంచినీటి, భోజన వసతులు , రిసెప్షన్ కౌంటర్స్ కు వచ్చు బస్సుల ట్రాఫిక్ నియం త్రణ , స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు , పకడ్బందీగా నిబంధనకు లోబడి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు.

# రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకం : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలసి ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కొరకు రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారురిటర్నింగ్ అధికారులు ఎలాంటి నిరక్ష్యం జరగకుండా కార్యదీక్షతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. ప్రతి విషయంలో అత్యంత జాగ్రత్త పాటించాలన్నారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారులు నిర్వర్తించాల్సిన విధులు బాధ్యతలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి రిటర్నింగ్ అధికారులు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ప్రతి మండలంలో మూడు లేదా నాలుగు ఎంపీటీసీ లకు ఒక రిటర్నింగ్ అధికారినీ, ప్రతి జెడ్పిటిసి కు రిటర్నింగ్ అధికారిని నియమించామని తెలిపారు. రాష్ట్రఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకత్వాలు రిటర్నింగ్ అధికారులు హ్యాండ్ బుక్ లో సవివరంగా ఉన్నాయని,వాటిని క్షుణ్ణంగా అవగాహన చేసుకొని దానికనుగుణంగా విధులు నిర్వర్తించాలని అన్నారు.రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నిర్వహణ నియమావళి ప్రకారం ఎన్నికల నోటీసు ఇవ్వాలని, నామినేషన్ల పేపర్ల స్వీకరణ, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నోటీసు బోర్డు పై స్వీకరించిన అభ్యర్థుల నేషన్ పత్రాల జాబితా, స్వీయ ప్రకటన ప్రతులను ప్రచురించాలని, నామినేషన్ పత్రాల పరిశీలన, ఏదేని నామినేషన్ పత్రాన్ని తిరస్కరించినచో దానికి గల కారణం తెలపాలని, నామినేషన్ పత్రాల జాబితా ప్రచురించాలని,అభ్యర్థుల ఉపసంహరణ నోటీసు స్వీకరించాలని, పోటీ చేయు జాబితా,గుర్తులు కేటాయింపు పోస్టల్ బ్యాలెట్ పేపర్ పోలింగ్ కేంద్రాలు ఉపయోగించే బ్యాలెట్ పేపర్ ముద్రణ, ప్రతిరోజు పర్య వేక్షించాలని, ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడినప్పటి నుండి ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని అన్నారు. ఏరోజుకారోజు టీ పోల్ సాఫ్ట్వేర్ లో ఆర్.ఓ. లు నివేదికలను ఎలక్షన్ ప్రాసెస్ మాడల్ ను ఉంచాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు,మాస్టర్ ట్రైనర్లు, పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభించిన మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క

ములుగు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :







మల్లంపల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ అమ్మవారి నూతన ఆలయం ప్రారంభానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు..... ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గతంలో మనం అమ్మవారు దుర్గమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించామని నిర్మాణ పనులు పూర్తి చేసి ఆలయ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని సీతక్క అన్నారు... ములుగు నియోజకవర్గం వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రతి గ్రామంలో అన్ని విధాలుగా ప్రతి ఒక్క పని పూర్తి చేస్తున్నామని ప్రజా ప్రభుత్వం ద్వారా ములుగు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షుడు హాట్కర్ స్వామి, సాదం సాంబయ్య, కరివేద రాజిరెడ్డి,మూల రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ భూక్యా రాజునాయక్, దొంతి ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూక్యా అమృతమ్మ, అజ్మీర మోహన్, భూక్యా క్రిష్ణ,మాజీ వార్డు సభ్యులు,రాజబాబు,కందికొండ శ్రవణ్ కుమార్, యూత్ నాయకులు ఐత శ్రీను,రామాచారి, రంజిత్, కుమార స్వామి, సాదం జైపాల్,మోత్కురి కుమారస్వామి,నంద రవి,సుధాకర్, రాములు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న బాదం ప్రవీణ్

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రైస్ మిల్లర్స్





**ములుగు, అక్టోబర్ 6, ప్రభాత వార్త :** ములుగు మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన దుర్గామాత దేవాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాదం ప్రవీణ్ ముఖ్యఅతిథిగా హాజరై దుర్గామాత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్ ఉపాధ్యక్షులు అక్కల రగోతం మరియు మహిపాల్ రెడ్డి దుర్గామాత కు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం గ్రామస్తులు రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తో పాటు రైస్ మిల్లర్ అసోసియేషన్ సభ్యులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

# ధర్మపురి వార్త

## బాలిక వైద్యం కోసం సాయం

ధర్మపురి, ప్రభాతవార్త.



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన నల్ల శేఖర్ , వసంత దంపతుల కూతురు ఇందు గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతుండగా, వైద్య ఖర్చుల కోసం బిజెపి రాష్ట్ర నాయకుడు దామెర రాం సుధాకర్ రావు రూ.5 వేలు సాయం అందించారు.సదరు నిరుపేద దంపతుల కుమారుడు సన్నీ సెకిల్ సెల్ వ్యాధితో మూడు రోజుల క్రితం మరణించగా, అదే వ్యాధితో బాధపడుతున్న ఇందు ను వైద్యం కోసం ఆసుపత్రికి తరలించారు. దాంతో తన వంతు సాయంగా రాం సుధాకర్ రావ్ స్థానిక బిజెపి నాయకులకు రూ. 5 వేలు పంపించాగా, వాటిని బాలిక తండ్రి శేఖర్ కు అందించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి.

ధర్మపురి ,ప్రభాతవార్త.



ధర్మపురి మండలం నక్కల పేట గ్రామానికి చెందిన బగ్గి లక్ష్మి (50) అనే మహిళ ఈ నెల 5 న రోడ్డు ప్రమాదానికి గురికాగా, చికిత్స పొందుతూ మృతి చెందింది.ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మృతురాలు లక్ష్మి నక్కల పేట గ్రామంలో ఆదివారం సాయంత్రం వేళలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, బుగ్గారం మండల కేంద్రానికి చెందిన భారత రాజశేఖర్ అనే వ్యక్తి ధర్మపురి నుండి దోనూరు వైపు కారులో వేగంగా వెళ్తూ,వెనుక వైపు నుండి లక్ష్మిని ఢీకొట్టడంతో తలకు , కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కోడలు లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వర్షాలతో నేల కొరిగిన పైరు, రైతన్న కంట కన్నీరు,



**ఎండపల్లి, ప్రభాతవార్త** మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు రైతన్న కంట కన్నీరు పెట్టిస్తున్నాయి. వర్షాల వల్ల పం టలు దెబ్బతిని అన్నదాతలు లబోదిబో మంటున్నారు. ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి, ఫలితంగా మండలం లోని పలు గ్రామాల్లో ప్రధానంగా వరి, తది తర పంటలు దెబ్బతిన్నాయి.లక్షల్లో పెట్టుబడి పెట్టి , వర్షాలతో గాలివానతో పంట నష్టం జరిగిన రైతులు దిగులు చెందుతున్నారు. గడిచిన యేడాది సైతం వర్షాల వల్ల పంట నష్టం జరిగిందని,నష్ట పరిహారం అందకపోవడంతో రైతులు ఇక్కట్ల పాలవుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పంటలు నేల కొరిగి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి సాగు చేసిన ,పంట,నష్టాలకు గురికావడం రైతులను మరింత కుంగదీస్తోంది.ప్రస్తుతం రైతులకు పంట చేతికొచ్చే తరుణంలో ఇలా జరగడంతో,రైతులు మరింత ఆందోళన చెందుతున్నారు, ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు

# ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ మొక్కలు నాటాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వార్డు, ల్యాబ్, మెడికల్ స్టోర్స్, ప్రసూతి గది తదితర విభాగాలను పరిశీలించారు. అక్కడికి వచ్చిన రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీ మాతా శిశు సంరక్షణ కార్డును పరిశీలించి టీకాల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను శుభ్రం చేయించాలని, ఎక్కడ చెత్తాచెదారం లేకుండా చూడాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఔషధ గుణాలున్న మొక్కలను నాటించాలని సూచించారు. సాధారణ ప్రసవాల ప్రాధాన్యతను గర్భిణీలకు వివరించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ ప్రసవాలను పెంచాలని ఆదేశించారు. అన్ని పాఠశాలల్లోనూ బుధవారం బోధన కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రామకృష్ణాపూర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఐదవ తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠం చదివించారు. రెండవ తరగతి విద్యార్థుల కోసం అవసరమైన ఫర్నిచర్ ను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న ప్రాథమిక విద్య అభ్యసిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో సురేందర్, ఎంఈఓ శ్రీనివాస్, మెడికల్ ఆఫీసర్ ప్రిసిల్లా పాల్గొన్నారు.





# వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు..

## డిఎంహెచ్ఓ డాక్టర్.రాజగోపాల్

*మానకొండూర్,(ప్రభాతవార్త :*

వైద్య సిబ్బంది విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య అధికారి డాక్టర్ రాజగోపాల్ సూచించారు. సోమవారం



మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాజగోపాల్ తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని, రికార్డులను జిల్లా అధికారి పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేద ప్రజల పట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వైద్య సిబ్బంది కి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో సుఖప్రసవాలు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సల్మాన్, ఎస్ హెచ్ ఓ రాజు నాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపిక.. గ్రామాల్లో ప్రజలే గుర్తిస్తున్నారు..

## కాంగ్రెస్ ఐదు మండలాల్లో.. విజయకేతనం ఎగురవేస్తుంది.. ఓడితల ప్రణవ్

*జమ్మికుంట/హుజురాబాద్, (ప్రభాతవార్త):*

రాష్ట్రంలో మరికొద్ది రోజుల్లో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలో ఒక్కొక్క మండలానికి 10మంది సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను నెల రోజుల క్రితం కమిటీలుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆయా మండలాల పరిధిలో గ్రామాలలో మండల బాధ్యులు ఒక్కొక్క గ్రామానికి వెళ్లి గ్రామకమిటీ ద్వారా ఆ గ్రామంలోని సబ్బండ వర్గాల ప్రజలను ఒకటిచేసి, ఆ గ్రామంలో రేపు జరుగనున్న ఎంపిటిసిలు, జెడ్పిటిసి అభ్యర్థుల ఎంపికపై ప్రజల మనోభావాలను గ్రామ కమిటీ నేతల అభిప్రాయాలను మండల కమిటీ సునిశితంగా నెల రోజులుగా పరిశీలిస్తూ, ఐదు మండలాల పరిధిలో చేసిన కసరత్తు పూర్తి కావచ్చిందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ సోమవారం ప్రభాతవార్తకు తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారిని చాలాకాలంగా పార్టీని పట్టుకుని ఉండి, మాట తప్పకుండా, మడమ తిప్పకుండా నిఖార్సైన కార్యకర్తగా ఉన్న నేతలను ఎన్నికల బరిలో దింపడం జరుగుతుందని, ఒక్క కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే హుజురాబాద్ నియోజకవర్గంలో ఓట్లు అడిగే సత్తా ఉందని ఓడితల ప్రణవ్ స్పష్టం చేసారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను, ఇవ్వని వాగ్దానాలను 18మాసాల కాలంలో ఏకదాటిగా అమలు చేస్తు వస్తుందని కాంగ్రెస్ నేత ప్రణవ్ గుర్తు చేసారు. ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంట్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, గృహాలక్ష్మి, చేయుత, పథకాలను అమలు చేయడంతో పాటు హామీ ఇవ్వనటువంటి సన్నబియ్యం పథకాన్ని అమలు చేసి, పేదలకు మూడు పూటల వారికి నచ్చిన భోజనాన్ని అందిస్తుందని ప్రణవ్ అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు అనతికాలంలోనే వేలాది ఉద్యోగాలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ధరణి ద్వారా అనేక ఇబ్బందులకు గురికావడంతో, రైతులకు గుంట భూమి ఎక్కడ నష్టం జరగకుండా భూ భారతి తీసుకువచ్చి భూ సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ప్రజలకు ఆరోగ్యశ్రీ, విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేకమైన ఫోకస్ పెట్టి ప్రజల కోసం పాటుపడుతున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఓడితల ప్రణవ్ బాబు అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చీకటి ఒప్పందాలతో ప్రజలకు దూరం అయ్యారని ప్రణవ్ బాబు అన్నారు. ఎన్నికలకు ముందు కులగణన జరిపిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో పారదర్శకంగా కులగణన నిర్వహించి, బిసిలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మాణం చేసి, భారత ప్రభుత్వానికి ఎన్నికల కమీషన్కు అందజేయడం జరిగిందని ప్రణవ్ అన్నారు. 42శాతం రిజర్వేషన్లను మద్దతు ప్రకటిస్తునే లోలోపల ప్రతిపక్ష రాజకీయ పార్టీలు కుట్రలు పన్నుతున్నారని బిసిలపై వారికి చిత్తశుద్ధి ఉంటే 8మంది పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి, బిల్లును ఆమోదింపజేయాలని ప్రణవ్ బాబు డిమాండ్ చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 10సంవత్సరాల పాటు ప్రజాపాలన కొనసాగిస్తున్నదని, గ్రామాల, పట్టణాల సమగ్ర అభివృద్ధికి సంపూర్ణమైన నిధులు మంజూరు చేస్తుందని, పాలిచ్చే గంగిగోవులాంటి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కడుతారు కానీ ప్రణవ్ బాబు ఆశాభావం వ్యక్తం చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో విజయం పొందుతే, వార్డులు, గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క మున్సిపాలిటీకి 15కోట్ల రూపాయలు మంజూరు చేసిందని, రాబోయే కాలంలో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు రానున్నాయని ఓడితల ప్రణవ్ స్పష్టం చేసారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో 108 గ్రామాల పరిధిలో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు ఓడితల ప్రణవ్ బాబు విజ్ఞప్తి చేసారు. నియోజకవర్గంలో ఐదు మండలాలలో ఐదు ఎంపిపి స్థానాలను, ఐదు జెడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో కైవసం చేసుకుంటుందని ఓడితల ప్రణవ్ ఆశాభావం వ్యక్తం చేసారు. గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసే నాయకులకు ఎన్నికల అనంతరం నామినేటేడ్ పదవుల్లో పెద్దపీట వేస్తామని, ప్రాధాన్యత ఇస్తామని ప్రణవ్ కాంగ్రెస్ నేతలకు భరోసా ఇచ్చారు.



# బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపు... గులాబీ జెండా ఎగరవేస్తాం...

## -- కమలాపూర్ లో కార్యకర్తల సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి...

*కమలాపూర్, (ప్రభాత వార్త):*

కమలాపూర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీకి కొత్త ఊపు కన్పిస్తుందని... ఖచ్చితంగా గులాబీ జెండా ఎగరవేస్తాం అని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. కమలాపూర్ మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.... అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకోసం కష్టపడి గెలిపించిన కార్యకర్తలు, నాయకులకు ఇప్పుడు తాను అండగా నిలబడి, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారిని గెలిపించేందుకు కష్టపడతానని హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ వందల కోట్లు వెచ్చించారని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కదాన్ని కూడా పూర్తిగా అమలు చేయలేదని తెలిపారు. రైతులు యూరియా కోసం తీవ్రంగా ఇబ్బందులు పడుతుండగా, యూరియా అందించని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు అడిగే హక్కే లేదని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకమై వారి విశ్వాసం గెలుచుకున్న వారికి మాత్రమే టికెట్లు కేటాయిస్తామని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగానే ఉందని, హుజురాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక సీట్లు గెలిపించి కేసీఆర్ కి కానుకగా అందిస్తామన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీల్లో వర్గ రాజకీయాలు ముదిరిపోయాయని, కానీ బిఆర్ఎస్ లో మాత్రం ఒక్కటే వర్గం " కేసీఆర్ వర్గం " అని స్పష్టం చేశారు. రాబోయే ఎంపిటిసి, జడ్పీటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం మొత్తం మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈనెల 9 నుంచి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఉప్పల్ గ్రామం రైల్వే బ్రిడ్జ్ నిర్మాణ పనులను బిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు పూర్తి చేసినా మధ్యలో కేంద్ర ప్రభుత్వం పనులు నిలిపివేసిందని విమర్శించారు. ప్రస్తుత రహదారి పై ఏర్పడిన గుంతల కారణంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ సంపత్ రావు, వైస్ చైర్మన్ ఇంద్రసేనా రెడ్డి, మాజీ జడ్పీటిసిలు లక్ష్మణ రావు, నవీన్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రావు, కేడీసిసి డైరెక్టర్ కృష్ణ చైతన్య, సమన్వయ కమిటి సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

